


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 7 జూలై 2026 పేజీలు 14


# ప్రజా అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ప్రియాంక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ప్రజల ఆర్జీలపై జిల్లా అధికారులు సత్వరమే స్పందించి,ఆర్జీదారుల సమస్యలను పరిష్కరించాలను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని,జి. జితేందర్‌రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి డా. నారాయణలతోకల్సి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను జిల్లా అధికారులు శాఖల వారిగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆమె సూచించారు. వర్షాకాలం ప్రారంభం అవడంతో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చూడాలని, వివిధ సమస్యలతో వచ్చే వారికి వైద్యాధికారులు నిరంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యాధికారులు నిరంతరం క్లస్టర్స్ వారిగా పర్యవేక్షించాలని,సి.ఎం. ప్రజావాణి, కలెక్టరేట్ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వరమే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రజావాణిలో మొత్తం 854 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.ఓ. అక్కేశ్వర్‌రావు,డి.ఎం.హెచ్.ఓ. డా. పుట్ల శ్రీనివాస్,జిల్లా సంక్షేమ అధికారులు జి. ఆశన్న,కోటాజీ,ఇలియాస్ అహ్మద్,డి.ఈ.వో. యాదయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్‌పేట,మేజర్ న్యూస్:విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపైనా సమానమైన ఆసక్తి పెంపొందించుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అమీర్‌పేట ధరంకరం రోడ్డులో గల మున్సిపల్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన తలసాని శంకర్ యాదవ్ రెండో స్మారక క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, అనంతరం బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి యువ క్రీడాకారులను ఉత్సాహపరిచారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ చదువుకు ప్రాధాన్యం ఇస్తూనే క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా సమయం కేటాయించాలని సూచించారు.క్రీడలకు తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్న ఆయన, టోర్నీలో పాల్గొంటున్న జట్ల వివరాలు అందిస్తే వారికి క్రికెట్ కిట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.మూడు రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో సుమారు 100 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు,అశోక్ యాదవ్,నామన సంతోష్, సురేష్ గౌడ్,రమేష్ గౌడ్,కరుణాకర్ రెడ్డి,కూతురు నర్సింహ,కట్టా బలరాం,రాజేష్ ముదిరాజ్,బాబా, ప్రకాష్ గౌడ్,ప్రదీప్ గౌడ్,ఉత్తమ్ సింగ్,సచిన్ తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనతో శేరిలింగంపల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

## శేరిలింగంపల్లి,కొండాపూర్ డివిజన్‌లలో రూ.24 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, గోపి నగర్, బాపు నగర్, డోయెన్స్, హాల్ కాలనీ, శిల్ప గార్డెన్, శిల్ప వ్యాలీ,సెంట్రల్ పార్క్ ఫేజ్--2, క్యాంలాట్ కాలనీ, ప్రభుపాద లేఔట్, కేఎంఆర్ ఎస్టేట్ కాలనీలలో రూ.19 కోట్ల 18 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, వరద నీటి కాల్వల నిర్మాణ పనులకు, అదేవిధంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్, ఓయూ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీలలో రూ.5 కోట్ల 38 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, స్మశాన వాటిక సుందరీ కరణ పనులకు ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని యాదవ కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ మాజీ కార్పొరే టర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్ తో కలిసి శంకుస్థాప నలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధి, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమా లను మరింత వేగవంతం చేస్తూ శాయశ క్తులా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అన్ని వేళలా అందు బాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసు కొని,

మిగతా 2లో

# డీసీసీ కార్యదర్శిగా శిరీష సత్తూరు

● కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తా ● తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తా ● తనకు పదవి ఇవ్వాలని సూచించిన నేతలకు కృతజ్ఞతలు కృతజ్ఞతలు ● డిసిసి కార్యదర్శి శిరీష సత్తూరు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి గా శిరీష సత్తూరు ను నియమించారు. ఈ సందర్భంగా శిరీష సత్తూరు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే నా రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకాలు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా నన్ను నియమించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను నాకు అప్పగించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. నా రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్త, మిత్రుడు, శ్రేయోభిలాషి మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. నాపై విశ్వాసం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవలో మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇస్తున్నాను అని అన్నారు.

## గుల్షన్ నగర్ నాలా దుస్థితిపై డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన ఆంజనేయులు సాగర్






కొండాపూర్,మేజర్ న్యూస్ : అంజయ్య నగర్ పరిధిలోని గుల్షన్ నగర్ బస్తీలో ఉన్న నాలాలో భారీగా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, నిర్మాణ శిథిలాలు పేరుకుపోవడంతో వర్షాకాలంలో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. కొద్దిపాటి వర్షానికే నాలా నీరు పొంగిపొర్లి రోడ్లపై వరద నీరు పారడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అంతేకాకుండా పేరుకుపోయిన చెత్త కారణంగా దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పై అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ ని కలిసి వినతిపత్రం అందజేశారు. గుల్షన్ నగర్ నాలా ను అత్యవసరంగా పూర్తిస్థాయిలో శుభ్రపరచడం తో పాటు, చెత్త తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ సంబంధిత అధికారులతో వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నయీమ్ రోహిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో మహిళలకు ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గొడుగుల పంపిణీ





చందానగర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ నాయకుడు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మహిళలకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వర్షాకాలంలో మహిళలకు గొడుగులు అందించడం ఉపయోగకరమైన కార్యక్రమమని పేర్కొన్నారు. అనంతరం మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మిరియాల రాఘవరావు, రజిని, కవిత, సంగీత, ఆశ, త్రిలోక్‌తో పాటు పలువురు మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పరామర్శించిన ప్రజాప్రతినిధులు, నాయకులు



దుండిగల్ మేజర్ న్యూస్ : వరంగల్ జిల్లా కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని సోమవారం శంభీపూర్‌లోని ఆయన నివాసంలో ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడటం సంతోషకరమని పేర్కొంటూ ఆయనకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, భగవంతుని కృపతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## మౌలిక వసతుల కల్పనతో శేరిలింగంపల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం





**మొదటి పేజీ తరువాయి** :వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రహదారులు, వరద నీటి కాల్వలు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనతో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మారబోయిన రాజు యాదవ్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అలరించిన ఆదివాసీ జానపద వైభవం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని పాల్కురికి సోమన మూల వేదికపై ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా మారుతి బృందం ప్రదర్శించిన గోండు ఆదివాసీ జానపద కళారూపం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆదిలాబాద్ గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి ఆరాధనను ప్రతిబింబించే గోండు భాషా జానపద గీతాలు, డప్పు, డోలక్, బోంద్యా వంటి సంప్రదాయ వాద్యాల మేళవింపుతో అద్భుతంగా అలరించారు. రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణ, ప్రత్యేక ఆహార్యం, ఉత్సాహభరితమైన నృత్య విన్యాసాలు గిరిజన సంస్కృతికి అద్దం పట్టాయి. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, ఐఎఎస్ డా. ఏనుగు నర్సింహా రెడ్డి, సహాయ సంచాలకులు పి. నర్సింలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. విజయ్ కుమార్ పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు.

## 10న ఏఐవైఎఫ్ కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలకు వ్యతిరేకంగా, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఈనెల10న కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌కు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మద్దతు ప్రకటిస్తున్నదని తెలిపారు. ఈ బంద్ కు సంబంధించిన గోడ పత్రికను హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర , వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల డిమాండ్ పట్టించుకోకపోతే బండకేసి బాదుతాం.. చాకిరేవులో ముంచుతాం

● చాకలి కులస్తుల్ని ఎస్సిలో చేర్చాలని డిమాండ్ ● కరెంటు బిల్లుల బకాయిలు ఇవ్వకుంటే.. ఇస్త్రీలు బంద్ పెడతామని కొత్త కొండ శ్రీలక్ష్మి హెచ్చరిక



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చాకలి కులస్తులను ఎస్ సి జాబితాలో చేర్చాలని, తమ డిమాండ్ ను విస్మరిస్తే ఈ అధికార కాంగ్రెస్ పార్టీని బండకేసి బాదుతామని, చాకిరేవుల ముంచుతామని చాకలి ఎ౨సి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం ఎల్ బి నగర్, సాగర్ రింగ్ రోడ్డులోని కేకే గార్డెన్స్ లో జరిగిన చాకలి ఎస్సీ సాధన సమితి తొమ్మిదో వార్షికోత్సవ మహాసభలో ఆమె మాట్లాడారు. నేటి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 2016లో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చాకలి కులస్తులకు ఎస్సీ హోదా కల్పించాలని అసెంబ్లీ చేసారని, ఇప్పుడు ఆయనే ముఖ్యమంత్రి గా ఉన్నారని, తమ డిమాండ్ ను నెరవేర్చాలని కోరారు. తాము అధికారంలోకి వస్తే తమ డిమాండ్ అమలు చేస్తామని కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ గత అసెంబ్లీ ఎన్నిక ల సభ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. చాకలి వారి ఆకాంక్ష ను పరిశీలిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిన నాటి ముఖ్యమంత్రి, ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష ఎతీం నేత కే. చంద్రశేఖర్ రావు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. తమ ఆశలు, ఆకాంక్ష లను పెడచెవిన పెడితే ఊరురా చాకలి ప్రజల్ని చైతన్యవంతం చేసి ఓటుతో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. 70 ఏళ్లుగా బీసీ జాబితాలో ఉన్నా సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, రాజకీయంగా అత్యంత వెనుకబడి ఉనికి ప్రశ్నర్థకంగా, బతుకు ఆగమయ్యే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే ఉచితంగా కరెంటు ఇస్తున్నామని చెప్పి ఆశ చూపి, వందల కోట్ల రూపాయల మేర పేరుకుపోయిన బకాయిలను చెల్లించలేదని, విద్యుత్ అధికారులు కరెంటు కనెక్షన్ కోత పెట్టారని, వృత్తి దారుల ఇస్త్రీ వృత్తి చేసుకోకుండ చేసారని విమర్శించారు. రజక ఫెడరేషన్ కు 9 వేల కోట్ల రూపాయలు కేటాయించి రజకుల సంక్షేమానికి తోడ్పాటు ఇవ్వాలని కోరుతున్నాము. రజకుల పై అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పున్నయ్య, సీనియర్ జర్నలిస్ట్ నీలం వెంకన్న, ప్రముఖులు అశోక్, జి.వెంకటప్ప, ముదిగొండ వెంకటప్ప, సట్టు వెంకటేశ్వర్లు, సట్టు నాగయ్య, డాక్టర్ రాజయ్య, మాజీ జడ్పీటీసీ రవి, నోముల రవి, పురుషోత్తం, రాయల శ్రీను, కోయలకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన ధర్నాచౌక్!

▶▶ పేదలకు ఇళ్ళపట్టాలు, ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని ▶▶ వామపక్షాల మహాధర్నా!




ముషీరాబాద్,మేజర్న్యూస్ : ప్రతి గుడెసెకూ పట్టా ఇవ్వాలి, ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలని కోరుతూ వామపక్షాలు మహాధర్నా నిర్వహించాయి.దర్నా చౌక్ సోమవారం ఎరుపెక్కింది. సీపీఐ, సీపీఎం, న్యూడెమొక్రస్, మాస్‌లైన్ ,తదితర వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. పేదల గుడెసెలకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ళు కెటాయించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. సీపీఎం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్రప్రధానకార్యదర్శి జాన్‌వెస్లీ, పశ్యపద్మ (రైతుసంఘం),జ్యోతి(ఐద్వా),సంధ్య (పీఓడబ్ల్యూ), స్టాలిన్(సీపీఐ), ఎం.గణేష్ (కొత్తగూడెం ,మేయర్),ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం(యాదవ్) , ఇ.టి.నర్సింహా-ధర్నాలో పాల్గొని పేదలకు ప్రభుత్వం ఇళ్ళస్థలాలు కెటాయించాలని, ఇందిరమ్మ ఇళ్ళుకెటాయించాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూమి, భూదాన్ భూములు పెద్ద సంఖ్యలో ఉన్నాయని ,కార్పొరేట్ సంస్థలకు కాకుండా పేదలకు ఇళ్ళస్థలాలు కెటాయించాలని నేతలుకోరారు.నేరేడుచర్ల, కొత్తగూడెం, హన్మకొండ, వనస్థలిపురం, మేడ్చెల్ రంగారెడ్డి ...తదితర రాష్ట్రంలోని అన్నిప్రాంతాల నుండి పేదలు పెద్ద సంఖ్యంలో ధర్నాకు హాజరయ్యారు.ఎర్రచీరలు కట్టుకుని మహిళలు, ఎర్ర చొక్కాలు వేసుకుని పురుషులు హాజరయ్యారు. ప్రజాగాయకులు పల్లెనర్సింహా, వెంకటాచారి బాలాజీనగర్-ఉద్యమగీతాలు ఆలపించారు. హాజరైన కార్యకర్తలు వారి పాటకు శ్రుతి కలపడమేగాక పాదం కలుపుతూ, ఈలవేస్తూ స్టెప్పులు వేసారు.ఉద్యమగీతాలతో దుమ్ములేపారు. రైతు సంఘం నేత పశ్యపద్మ మాట్లాడుతూ ఇది ప్రజాపాలన కాదు బుల్డోజర్ పాలన అని విమర్శించారు. పేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. సుమారు 3వేల మంది పేదలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్పేస్' సరికొత్త ప్రయోగం!స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ద్వారా నింగిలోకి 'మిషన్ ఎంబ్రేస్'

- జూలై 12 నుంచి ఆగస్టు 4 మధ్య ప్రయోగ విండో ఖరారు - కేవలం 4 నెలల్లోనే టెక్నాలజీని సిద్ధం చేసి సరికొత్త రికార్డు సృష్టించిన భారతీయ స్టార్టప్

హైదరాబాద్, మేజర్ న్యూస్: అంతరిక్షంలో ప్రమాదకరంగా మారుతున్న శాటిలైట్ వ్యర్థాల (స్పేస్ డెబ్రిస్) నిర్మూలనకు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ అంతరిక్ష స్టార్టప్ సంస్థ 'కాస్మోసర్వ్ స్పేస్' ఒక చారిత్రాత్మక ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోనే మొదటిసారిగా కక్ష్యలో ఉన్న డెడ్ శాటిలైట్లను సురక్షితంగా పట్టుకునే 'సాఫ్ట్ రోబోటిక్ క్యాప్చర్' సాంకేతికతను ప్రదర్శించడానికి 'మిషన్ ఎంబ్రేస్' ను సంస్థ ప్రకటించింది. మరో ప్రముఖ భారతీయ ప్రైవేట్ అంతరిక్ష సంస్థ 'స్కైరూట్ ఏరోస్పేస్' కి చెందిన 'విక్రమ్-1' రాకెట్ తొలి కక్ష్య ప్రయోగం (మిషన్ ఆగమన్) ద్వారా ఈ పేలోడ్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగానికి సంబంధించిన లాంచ్ విండో జూలై 12 నుండి ఆగస్టు 4, 2026 మధ్య ఖరారైంది. ప్రస్తుతం అంతరిక్షంలో వేలాది పనిచేయని (డెడ్) శాటిలైట్లు, వ్యర్థాలు తిరుగుతూ కొత్త ఉపగ్రహాలకు ముప్పుగా మారుతున్నాయి. వీటిని తొలగించడానికి కాస్మోసర్వ్ స్పేస్ సంస్థ ఒక ప్రత్యేకమైన డ్యూయల్-స్పేస్‌క్రాఫ్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇది ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఇతర సాంకేతికతల కంటే కేవలం 10వ వంతు ఖర్చుతోనే అంతరిక్ష వ్యర్థాలను పట్టుకుని తొలగించగలదు. ఈ ప్రయోగం ద్వారా అంతరిక్షంలో ఆ టెక్నాలజీ పనితీరును ప్రపంచంలోనే మొదటిసారిగా పరీక్షించనున్నారు. 4 నెలల్లోనే అద్భుతం -- ఇస్రో శాస్త్రవేత్తల పర్యవేక్షణ: సంస్థ స్థాపించిన ఏడాది లోపే, కేవలం 4 నెలల రికార్డు సమయంలోనే ఈ అధునాతన రోబోటిక్ క్యాప్చర్ టెక్నాలజీని కాన్సెప్ట్ స్థాయి నుండి ప్రయోగానికి



సిద్ధం చేయడం విశేషం. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఈ స్థాయికి చేరుకున్న స్టార్టప్‌లలో ఒకటిగా కాస్మోసర్వ్ నిలిచింది. మాజీ ఇస్రో శాస్త్రవేత్తలు మరియు పరిశ్రమ నిపుణులతో కూడిన స్వతంత్ర కమిటీ పర్యవేక్షణలో అన్ని రకాల కఠినమైన పరీక్షలు పూర్తి చేసుకున్న తర్వాతే ఈ ప్రాజెక్టుకు అనుమతులు లభించాయి. ఈ సందర్భంగా కాస్మోసర్వ్ స్పేస్ ఫౌండర్ ు సీఈఓ డాక్టర్ చిరంజీవి ఫణీంద్ర మాట్లాడుతూ, "భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ ఆర్బిటల్ లాంచ్‌లో భాగం కావడం మరియు ప్రపంచంలోనే తొలిసారిగా సాఫ్ట్ రోబోటిక్ క్యాప్చర్ సాంకేతికతను పరీక్షించబోతుండటం గర్వకారణంగా ఉంది. అంతరిక్షాన్ని సురక్షితంగా, స్థిరంగా ఉంచేందుకు మా మిషన్ ఎంబ్రేస్ కీలకమైన మొదటి అడుగు" అని తెలిపారు.

# 9న 216లలిత గీతాల ఆలపన... రికార్డు కోసం..!.

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ సృజన భారతి కల్పన కళానికేతన్ తెలంగాణ జాగృతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఎంకే రాము ( రసమయి సంస్థ అధినేత) రచించిన 216 లలిత గీతాల విభావరి త్యాగరాయ గాన సభలో నిర్వహిస్తున్నారు ఈ నెల 9న సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని డాక్టర్ ఎంకే రాము ఓ ప్రకటనలో తెలిపారు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సాధించే ఈ రికార్డ్ ప్రక్రియను కళాభిమానులు ఆదరించి ప్రోత్సహించాలని తెలిపారు జి భవాని ప్రసాద్ విశ్రాంత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం నరసింహప్ప ( ఐ ఆర్ ఎస్ ) తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి డాక్టర్ నాళేశ్వరం శంకరం ఎం కె ఆర్ ఆశాలత డాక్టర్ వి డి రాజగోపాల్ డాక్టర్ ఎస్పీ భారతి రాంజీ సాధన నరసింహా చారి రఘు శ్రీ డాక్టర్ పోతుకుచి ఉమా భట్టీశ్వర శర్మ బింగి నరేంద్ర గౌడ్ - అతిథులుగా పాల్గొంటున్నారు నాట్య గురువు డాక్టర్ లలితా సింధూరి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఉంటాయి శిఖరం కృష్ణ సృజన భారతి కొమ్మూరి ప్రసాద్ కల్పన కళానికేతన్ దొంతి జంగయ్య గౌడ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు ఈ కార్యక్రమం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కానుంది ఈ వేడుకను విజయవంతం చేయాలని డాక్టర్ ఎంకే రాము కళా ప్రియులను కోరుతున్నారు

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో TG రాష్ట్ర BC, SC & ST చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు హరినాథ్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో, సామాజిక సమానత్వం సాధనలో, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక, రాజకీయ నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# బోయిన్ పల్లి జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారుల గైర్హాజరు

▶▶ బడి ముందు దుర్వాసన వెదజల్లుతున్న చెత్తకుండీలు

▶▶ ఏఈ, డీఈ లు ఫోన్లకు కూడా స్పందించరు

▶▶ ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహం

సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ బోయిన్ పల్లి జీహెచ్ఎంసీ సర్కిల్‌లో మున్సిపల్ పరిపాలన అధికారులు, సిబ్బంది తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా డిప్యూటీ ఇంజనీర్ (డి ఈ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ ఈ) అధికారులు గత నెల రోజుల నుండి కార్యాలయం వైపు కూడా రాకపోవడంతో పాటు ఫోన్లు కూడా ఎత్తక పోవడంతో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా హిల్స్ స్ట్రీట్ ప్రభుత్వ పాఠశాల ఎదుట ఏర్పాటు చేసిన మూడు చెత్త బిన్‌ల వలన విద్యార్థులేహ్, అధ్యాపకులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. వర్ష కాలంలో ఈ చెత్త కుండీల నుంచి వచ్చే దుర్వాసన కారణంగా పిల్లలు అనారోగ్యం పాలయ్యే అవకశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం కావడంతో చెత్తలోని మలినాలు మరింతగా కుళ్లి దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు పెరిగే అవకాశం ఉంది. దీంతో డెంగ్యూ, మలేరియా వంటి అంటు రోగాలు, వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాఠశాల ప్రాంగణం పక్కనే ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు నెలకొనడం బాధాకరమని పిల్లల తల్లిదండ్రులు మండిప డుతున్నారు. ఈ బడి ప్రాంగణంలోనే చిన్న పిల్లల హాస్టల్ కూడా ఉండడం గమనార్హం. పేద ప్రజల పిల్లలు మాత్రమే ఈ బడికి వస్తారు కదా అనే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అదే కార్పొరేట్ పాఠశాల పక్కన ఇలాంటి పరిస్థితులు ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరించే వారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి చెత్త బిన్‌లను అక్కడి




నుంచి తరలించి, శుభ్రత చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్పందించని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, ఖాళీగా ఉన్న డి ఈ, ఏ ఈ పోస్టులకు కొత్త అధికారులను భర్తీ చేసి, సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే పరిస్థితి మరింత దిగజారే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

# వంద కుటుంబాల్లో "ఎంఎంఎస్" కొత్త ఆశలు

- 100కు పైగా ఉచిత మోకాలి శస్త్ర చికిత్సలు
- ఘనంగా డా. పువ్వాడ నయన్ రాజ్ జన్మదినం
- మరో 40కు పైగా రోగులకు విజయవంతంగా శస్త్ర చికిత్సలు
- పేదలకు అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న ఎంఎంఎస్ హాస్పిటల్స్




హైదరాబాద్ ప్రతినిది, జూలై 6: హైదరాబాద్‌లోని బాచుపల్లిలో గల మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో డా. పువ్వాడ నయన్ రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా, ఎంఎంఎస్ హాస్పిటల్స్ పేద, నిరుపేద రోగులకు మరో 40కు పైగా ఉచిత మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించింది. దీంతో ఇప్పటివరకు 100కు పైగా ఉచిత మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు పూర్తి చేసి, వందకు పైగా కుటుంబాల్లో కొత్త ఆశను నింపినట్లు ఆసుపత్రి యాజమాన్యం సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపింది. ఎంఎంఎస్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణుడు డా. పువ్వాడ నయన్ రాజ్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని వ్యక్తిగత వేడుకగా కాకుండా సమాజ సేవకు అంకితం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మోకాళ్ల సమస్యలతో బాధపడుతున్న అనేక మంది రోగులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా శస్త్రచికిత్స చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి అత్యాధునిక వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితి కారణంగా ఎవరూ చికిత్సకు దూరం కాకూడదని, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రారంభమైన నాటి నుంచే పేద ప్రసూతి తల్లులకు ఉచిత ప్రసూతి కిట్‌ను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఇటీవల మహిళా దినోత్సవం సందర్భంగా కార్యనిర్వాహక సంచాలకురాలు పువ్వాడ అపర్ణ రాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి, అర్హులైన కుటుంబాలకు మగ శిశువు జన్మిస్తే రూ.5,000, ఆడ శిశువు జన్మిస్తే రూ.6,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రతి తల్లి సురక్షితంగా ఉండాలని, ప్రతి శిశువు ఆరోగ్యంగా జీవితాన్ని ప్రారంభించాలని, ఆడబిడ్డ జననాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వివరించారు. ఈ సందర్భంగా మాజీ రవాణా శాఖ మంత్రి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం ప్రతి అర్హుడికీ అందుబాటులో ఉండాలన్నదే మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సిద్ధాంతమని అన్నారు. సేవాభావంతో చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగుతాయని తెలిపారు. ఎంఎంఎస్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డా. బ్రిగేడియర్ పి.ఎస్.కె. పటేల్ మాట్లాడుతూ, ఈ ఉచిత మోకాలి మార్పిడి కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులు, నిపుణులైన అనస్థీషియా బృందం, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపీ విభాగం సమన్వయంతో రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంఎంఎస్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. పువ్వాడ నయన్ రాజ్, కార్యనిర్వాహక సంచాలకురాలు పువ్వాడ అపర్ణ రాజ్, సూపరింటెండెంట్ డా. బ్రిగేడియర్ పి.ఎస్.కె. పటేల్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపీ విభాగం, పరిపాలనా బృందం, ఆసుపత్రి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సామాజిక ప్రముఖులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన జగదీశ్వర్ గౌడ్






హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు బలమైన పునాదని, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)తో మాట్లాడి, ఓటరు నమోదు దరఖాస్తుల ను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన పౌరులకు ఓటు హక్కు కల్పించేలా అధికారులు పారదర్శకంగా, సమర్థవంతంగా పని చేయాలని కోరారు.స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# ఏఐ ఆధారిత సాంకేతిక విద్యకు డీఆర్కే - ఆల్టా భాగస్వామ్యం




ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతిక విద్యను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఆల్టా స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లోని డీఆర్కే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఆర్కేఐఎస్టీ)తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యంతో విద్యార్థులకు ఆధునిక కంప్యూటర్ సైన్స్ విద్యతో పాటు ప్రాజెక్టు ఆధారిత శిక్షణ, పరిశ్రమ అనుభవం, కృత్రిమ మేధ, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో ప్రత్యేక నైపుణ్యాలను అందించనున్నారు. దక్షిణ భారతదేశంలో ఆల్టా తన కార్యకలాపాలను విస్తరిస్తూ హైదరాబాద్‌ను కొత్త కేంద్రంగా ఎంపిక చేసింది. హైదరాబాద్ కేంద్రంలో ప్రవేశాలు ఆల్టా స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఏఎస్ఏటీ--2026) ద్వారా నిర్వహించనున్నారు. ప్రతిభ ఆధారంగా ఎంపికైన విద్యార్థులకు వంద శాతం వరకు ఉపకార వేతనాలు అందించనున్నట్లు సంస్థ వెల్లడించింది. కోర్సులో భాగంగా వ్యక్తిగత మాక్‌బుక్, ఏఐ ఆధారిత పాఠ్యాంశాలు, ప్రత్యక్ష ప్రాజెక్టులు, హ్యాకథాన్‌లు, ఇన్నోవేషన్ ల్యాబ్, మూడో సంవత్సరం నుంచి చెల్లింపు ఇంటర్న్‌షిప్‌లు, మొదటి సంవత్సరం నుంచే ఉద్యోగాల కోసం ప్రత్యేక శిక్షణ, వెయ్యికి పైగా నియామక భాగస్వామ్య సంస్థలతో అనుసంధానం వంటి సదుపాయాలు కల్పించనున్నారు.డీఆర్కే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డి. బాలచంద్రశేఖర రావు మాట్లాడుతూ, విద్యార్థులను భవిష్యత్ పరిశ్రమ అవసరాలకు సిద్ధం చేయడంలో ఈ భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఆల్టా వ్యవస్థాపకుడు ఆశిష్ ముంజల్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతున్న దశ నుంచే వాస్తవ ప్రాజెక్టులపై పనిచేసే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. వ్యవస్థాపక డైరెక్టర్ హర్షిత్ అగర్వాల్ మాట్లా డుతూ, పట్టభద్రులయ్యేలోపే విద్యా ర్థులు ఉపాధికి సిద్ధమయ్యేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. 2004లో స్థాపితమైన డీఆర్కే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏఐసీటీఈ ఆమోదం, నాక్ గుర్తింపు, యూజీసీ స్వయంప్రతిపత్తి హోదాతో జేఎన్‌టీయూ హైదరాబాద్‌కు అనుబంధంగా పనిచేస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఏఐ ఆధారిత విద్య, పరిశ్రమ అనుసంధాన శిక్షణ, ప్రత్యక్ష అనుభవంతో కూడిన నైపుణ్యాలను విద్యార్థులకు అందించి, భవిష్యత్ సాంకేతిక రంగానికి అవసరమైన నిపుణులను తీర్చిదిద్దడమే ఇరు సంస్థల లక్ష్యంగా పేర్కొన్నాయి.

# విద్యార్థులకు సహకారం

- విద్యార్థులకు సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ సహకారం
- పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్లేట్స్, బ్యాగులు పంపిణీ
- డీజీఎం మురళీ కృష్ణ




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రభుత్వ దూరదృష్టితో సహకార మంత్రిత్వ శాఖ స్థాపించబడింది. సహకార మంత్రిత్వ శాఖ యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, 29.06.2026 నుండి 06.07.2026 వరకు సహకార వారోత్సవాలను జరుపుకోవాలని ప్రతిపాదించబడింది. సహకార బ్యాంకులు సహకార క్రెడిట్ సొసైటీల ద్వారా ఈ వారోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని ఎన్ ఏ ఎఫ్ సి యు బి నిర్ణయించింది. ఇందులో భాగంగా ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ – కూకట్ పల్లి బ్రాంచ్ వారిచే కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ప్లేట్స్ ఆహారము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఏ సోమ లింగము గౌడ్, డీజీఎం మురళీకృష్ణ బ్రాంచ్ మేనేజర్ – రామినేని నరేంద్ర , చీఫ్ మేనేజర్ జి. గీతాంజలి సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు.

# 10 న ఓయూలో మెగా జాబ్ మేళా




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 10న ఓయూ లోని ఇంజనీరింగ్ బ్లాక్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ట్రైనింగ్ ప్లేస్మెంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ( టీ టీ పి ఓ ఏ) అధ్యక్షుడు జయరాం తెలిపారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ఎంజీఆర్ గౌడ్, జీవీకే ఫౌండర్ చైర్మన్ అజయ్ కుమార్, రాజులతో కలిసి ఆయన మాట్లాడారు. దాదాపు 33 కంపెనీల హెచ్ఆర్ లు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నారని తెలిపారు. ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చునని నిరుద్యోగులకు తెలిపారు. దాదాపు 1500 మందికి ఉద్యోగాలు వారి అర్హతల ఆధారంగా కల్పించనున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళాలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దాదాపు 8700 మంది యువకులు రిజిస్టర్ అయినట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన పది, ఐటిఐ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ అర్హత కలిగిన యువకుల వరకు రిజిస్టర్ చేసుకోవచ్చునని తెలిపారు. జీవికే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నమోదు కొరకు 9391 927259, 8375012345, 8466970 308 లను సంప్రదించాలని వారు కోరారు

## డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్ బిజెపి నాయకుల నివాళి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు, మహోన్నత దేశభక్తులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఈ రోజు బౌద్ధనగర్ డివిజన్‌నాయకులతో కలిసి మేకల కీర్తి హర్ష కిరణ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి స్మృత్యర్థం ఒక మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మేకల కీర్తి హర్ష కిరణ్ ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జండాలు, ఇద్దరు ప్రధానులు ఉండకూడదు అంటూ కాశ్మీర్ పూర్తి విలీనం కోసం మరియు దేశ సమగ్రత కోసం డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఒక గొప్ప మేధావిగా, దార్శనిక నాయకుడిగా దేశ సేవలో చూపిన మార్గం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయి దత్తు, హనుమంత ముదిరాజ్, మూల అరవింద్, సతీష్ నేత, శ్యాంరాజ్, భిక్షపతి, సంగం జగదేశ్వర్ నేత, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

## దివ్యాంగ వేదన దీక్షలలో పలువురు వక్తలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము దివ్యాంగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల ఉద్యమం చేస్తామని పలువురు వక్తలు హెచ్చరించారు సోమవారం నాడు సరూర్నగర్ లోని హుడా కాంప్లెక్స్ ఎంట్రెన్స్ వద్ద సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగ్ వేదన దీక్ష జరిగింది. ఈ దివ్యాంగ్ వేదన దీక్షకు పలువురు ప్రముఖులు హాజరై మద్దతు ప్రకటించారు సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె.వి గౌడ్ ప్రధాన కార్యదర్శి ఏర్పుల బాలస్వామి సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ హైదరాబాద్ రీజన్ ఇంచార్జ్ వరంగల్ రమేష్ మల్కాజిగిరి మున్సిపల్ ఇంచార్జ్ రాపాక వెంకట్ విద్యార్థి విభాగం నాయకులు ప్రదీప్ పాశం వంశీ తదితరులు ఆధ్వర్యంలో దివ్యంగుల వేదన దీక్ష కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం, మరుగుజ్జు వికలాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, మహిళా వికలాంగ నాయకురాలు జయలక్ష్మి,, ధనలక్ష్మి, బాలలత, తదితర వికలాంగ నేతలు పాల్గొన్నారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టి చిరంజీవులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసం సత్యనారాయణ, బీసీ నేతలు బొమ్మ రఘురాం నేత, కాసెట్టి కుమార్ నకిరే కంటి శ్రీనివాస్ గౌడ్ తదితరు పాల్గొన్నారు. గత ఎన్నికల ముందు వికలాంగులకు పెన్షన్లు 2000 రూపాయలు అదనంగా కలిపి 6000 పెంచుతామని హామీ ఇచ్చి అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు లక్షల కోట్ల బడ్జెట్లో వికలాంగులకు కేటాయించేది అతి తక్కువైనా వారికి కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడం పాలకుల చిత్తశుద్ధి లోపమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వము వికలాంగుల చట్టం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా వికలాంగుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తుందని, నిర్లక్ష్యం వహిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# మొహర్రం త్యాగానికి ప్రతీక

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మొహరం త్యాగం, ధర్మం, శాంతి, మానవతా విలువ లకు ప్రతీక అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మొహర్రం 19రోజు పురస్కరించుకుని హైదర్‌నగర్‌లో షియా ముస్లిం సోదరులు నిర్వహించిన మొహరం కార్యక్రమంలో ఎమ్మెల్యే, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి, సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సోదర భావంతో కలిసి జీవించడమే భారతదేశ గొప్ప సంస్కృతి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో మత సామ రస్యాన్ని మరింత బలోపేతం చేసే కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అం డగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షియా ముస్లిం నాయకులు ఖరార్ అలీ, బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, ఖలీల్, వాసగోని శ్రీని వాస్ గౌడ్, నర్సింగ్ రావు, ఉపేందర్, శ్రీకాంత్, ఇమ్రాన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన్ నగర్ కమ్యూనిటీ హాల్‌ను కాలనీవాసుల కోసమే వాడాలి

## జోనల్ కమిషనర్ కు, మాజీ కార్పొరేటర్ శ్రవణ్ ఫిర్యాదు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మధుసూదన్ నగర్ కమ్యూనిటీ హాల్ ను కాలనీవాసుల కోసమే వినియోగించాలని మాజీ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. సోమవారం ఆయన , ప్రజావాణి కార్యక్రమానికి, ఆ కాలనీవాసులతో వెళ్లి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను కలిసి కమ్యూనిటీ హాల్ భవనం కబ్జాపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, తమ కాలనీలో ఉన్న రెండు కమ్యూనిటీ హాళ్లను లైబ్రరీ,పబ్లిక్ హెల్త్ సెంటర్, 'సర్' హెల్ప్ డెస్క్ తదితర పేర్లతో జిహెచ్ఎంసి సిబ్బంది ఆక్రమించు కున్నారని, లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి తాము నిర్మించుకున్న ఈ భవనంలో తమను అడుగు పెట్టనివ్వట్లేదంటూ వారు ఫిర్యాదు చేశారు. 'సర్' హెల్ప్ డెస్క్ ను కాలనీ లోపల పెట్టడం కన్నా, కాలనీ మొదటి భాగంలో ఉన్న పోలింగ్ స్టేషన్లో సిద్ధార్థ కాన్వెంట్ హై స్కూల్ లో పెడితే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తాము ముందుకు వచ్చి జిహెచ్ఎంసి సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని, మౌలిక సదుపాయాలు సైతం ఏర్పాటు చేస్తామనికాలనీ వాసులు, జోనల్ కమిషనర్ కు తెలిపారు. లైబ్రరీని సైతం ఇక్కడి నుంచి వెంటనే తరలించాలని వారు కోరారు. సిబ్బంది నిర్లక్ష్యంగా తమ కమ్యూనిటీ హాల్ ని వాడుకున్న తర్వాత, కనీసం తాళం వేసి



వెళ్లటం లేదని, అందువల్ల దీనిలో అసాంఘిక కార్యకలాపాలు జరుగు తున్నాయని వారు వాపోయారు. దీనికి స్పందించిన జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ను అందరికీ అనువై న ప్రదేశంలోకి మారుస్తామని హామీనిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాలనీ సమాఖ్య సభ్యులు బాలకృష్ణ, సుబ్బారావు, మెహెర్, భాస్కర్, భానుమూర్తి,శ్రీకాంత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ళపట్టాలు ఇవ్వాలి : సీపీఐ(ఎంఎల్)న్యూడెమొక్రసీ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పేదలకు ఇళ్ళపట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్)న్యూడెమొక్రసీ నేతలు కోరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల నుండి సుమారు 25మంది కార్యకర్తలు నగరంలోని ధర్నా చౌక్‌లో జరిగిన మహాధర్నాలో పాల్గొన్నారు. వాసపల్లయ్య, కరుణాకర్,వేమునూరి పావని, పసుపులేటి మల్లీశ్వరి,రజాక్, ఆనంద్, సిరికొండ శ్యామల,పానగంటి దేవయ్య, గుంట్ల మట్టమ్మ,సుజాత, నర్సమ్మ,చెన్నమ్మ , నాగేంద్ర, చందనబోయిన లక్ష్మమ్మ, విజయ్,శివ,ఆనంద్–తదితరులు ఈ మహాధర్నాలో పాల్గొన్నారు. తాము గత 20యేళ్ళకు పైగా ఇళ్ళస్థలాల కోసం ఉద్యమిస్తున్నామని, పూర్తిపేదలుగా ఉన్నతమకు పట్టాలు, లేదా ఇందిరమ్మ ఇళ్ళు ఖచ్చితంగా ఇవ్వాలని, నేరేడుచర్ల నుండి ఇందిరాపార్కు ధర్నా చౌక్ కు వచ్చి ధర్నాలో పాల్గొన్నామన్నారు. ఎన్నో ఆందోళనలను చేస్తున్నా గత ప్రభుత్వంలో లాగానే ఈ ప్రజాపాలనలోనూ ప్రభుత్వం పేదలను పట్టించుకోవడం లేదని కార్యకర్తలు ఆవేదన , ఉగ్రహం వ్యక్తం చేసారు.

# నిస్వార్థ సేవకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అఖండ భారతదేశం సాధన లక్ష్యంగా జీవితాన్ని త్యాగం చేసిన శ్యాంప్రసాద్ ముఖర్జీ 125వ జయంతిని బిజెపి నేతలు హిమాయత్ నగర్ వై జంక్షన్ లోని ఎస్బిఐ వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు బిజెపి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సేవ కోసం జీవితాన్ని పణంగా పెట్టిన మహనీయుడిగా కీర్తించారు. జన సంఘ్ స్థాపనతో బిజెపి పార్టీకి బీజం వేసి దేశ నిర్మాణంలో ప్రథముడిగా నిలిచాడని కొనియాడారు. ఆయన మార్గం భారతీయులందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, మహిళా నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గర్భాశయాన్ని దాటి మూత్రాశయం వరకు విస్తరించిన మాయ

### 27 వారాల శిశువును కాపాడిన వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గర్భధారణలో అత్యంత అరుదుగా కనిపించే మాయ (ప్లాసెంటా) గర్భాశయాన్ని దాటి మూత్రాశయం వరకు విస్తరించిన ప్రమాదకర పరిస్థితిలో ఉన్న 34 ఏళ్ల గర్భిణికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి తల్లి, 27 వారాల పసికందు ప్రాణాలను కాపాడారు. తీవ్రమైన కడుపు నొప్పి, పొత్తికడుపులో ద్రవం చేరడం, మూత్రం లో అధిక ప్రోటీన్, ఊపిరితిత్తుల చుట్టూ ద్రవం చేరడం వంటి సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన గర్భిణికి ఎంఆర్ఐతో పాటు ఇతర పరీక్షలు నిర్వహించగా, మాయ పూర్తిగా గర్భాశయాన్ని చీల్చుకుని మూత్రాశయానికి అతుక్కుపోయినట్లు వైద్యులు గుర్తించారు. దీంతో ఎప్పుడైనా ప్రాణాంతక రక్తస్రావం సంభవించే ప్రమాదం ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో అత్యవసరంగా శస్త్రచికిత్స చేపట్టి ముందుగా శిశువును సురక్షితంగా ప్రసవింపజేశారు. అనంతరం గర్భాశయాన్ని తొలగించడంతో పాటు మూత్రాశయంలో దెబ్బతిన్న భాగాన్ని కూడా తొలగించారు. శస్త్రచికిత్స సమయంలో భారీ రక్తస్రావాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక వైద్య పద్ధతులు, రక్త మార్పిడి నిర్వహించారు.ముందస్తుగా జన్మించిన ఆడ శిశువును నవజాత శిశు నిపుణుల పర్యవేక్షణలో చికిత్స అందించగా, తల్లికి ఐసీయూలో ప్రత్యేక వైద్య సంరక్షణ కల్పించారు. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ కోలుకుంటున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అత్యంత క్లిష్టమైన ఇలాంటి గర్భధారణలను ముందస్తుగా గుర్తించి, అను భవజ్ఞులైన బహుళ విభాగాల వైద్య బృందం సమన్వయంతో చికిత్స అందించడం వల్లే ఈ అరుదైన వైద్య విజయం సాధ్యమైందని ఆసుపత్రి వెల్లడించింది.

## ఫెర్నాండెజ్ లో 'లిటిల్ ఫెర్న్స్' పీడియాట్రిక్ ఇన్‌పేషెంట్ సేవలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఫర్నేండెజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 'లిటిల్ ఫెర్న్స్' పేరుతో ప్రత్యేక పీడియాట్రిక్ ఇన్‌పేషెంట్ సేవలను బోగ్గులకుంట, బంజా రాహిల్స్(స్టార్క్ హోమ్), హైదర్ గూడ శాఖల్లో ప్రారంభించినట్లు ఫెర్నాండెజ్ హాస్పిటల్ నియోనాటాలజీ, పీడియాట్రిక్స్ విభాగం హెడ్ డాక్టర్ సునీల్ పవార్, డాక్టర్ ఎవీటా ఫెర్నాండెజ్ లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ స్వల్పకాలిక అడ్మిషన్ అవసరమైన చిన్నారులకు అనుభవజ్ఞులైన పిల్లల వైద్యులు, ప్రత్యేక నర్సింగ్ బృందాలు, పిల్లలకు అనుకూల వాతావరణం, తల్లిదండ్రుల కోసం మదర్ ఫ్రెండ్లీ గదులతో కుటుంబ, కేంద్రీకృత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. జ్వరం, గ్యాస్ట్రో ఎంటెరిటిస్, డీహైడ్రేషన్, బ్రోంకియోలైటిస్, ఆస్తమా తీవ్రతరం, ఫిబ్రైల్ సీజర్స్, స్వల్ప న్యుమోనియా తదితర సమస్యలకు చికిత్స అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అడ్మిషన్లు, వివరాల కోసం ఫోన్ 18004191397 నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

# ఎన్నికలు వద్దు -విలీనం ముద్దు: బహుజన వర్కర్స్ యూనియన్




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో "ఎన్నికలు వద్దు -- విలీనం ముద్దు" అనే నినాదంతో, చట్టం నెం. 07 ఆఫ్ 2023ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన బహుజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం -- రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఆర్టీసీలోని వివిధ ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్ల ప్రతినిధులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాజిద్ మహమ్మద్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా ప్రభుత్వాలు ఆర్టీసీ సమస్యలను నిర్లక్ష్యం చేయడం బాధాకరమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడానికి అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొంది, గవర్నర్ ఆమోదంతో చట్టం నెం. 07 ఆఫ్ 2023గా 15-09-2023న గెజిట్ నోటిఫికేషన్ విడుదలైందని గుర్తుచేశారు. ఆ చట్టం ప్రకారం ప్రభుత్వం "అపాయింటెడ్ డే"ను ప్రకటించి విలీన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు అమలు చేయకుండా యూనియన్ ఎన్నికల వైపు అడుగులు వేయడం చట్టస్ఫూర్తికి, రాజ్యాంగబద్ధ పాలనకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు. బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సమావేశానికి హాజరైన యూనియన్లు మరియు అసోసియేషన్లు ఒకే తీర్మానానికి వచ్చాయని, అదే "ముందు విలీనం -- తర్వాత మిగతా ప్రక్రియలు" అనే అభిప్రాయమని తెలిపారు. ప్రస్తుతం ఉన్న జేఏసీ (జీూజ) తమ అధికారిక అభిప్రాయాన్ని వెల్లడించేందుకు కొంత సమయం కోరిన నేపథ్యంలో, 08-07-2026 ఉదయం 10:00 గంటలకు బహుజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మరో సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం, ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలు నిర్వహించవద్దని కోరుతూ లేబర్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు సమావేశాన్ని విజయవంతం చేసినందుకు బహుజన వర్కర్స్ యూనియన్ ధన్యవాదాలు తెలిపింది., కార్మికుల హక్కులు, ఆర్టీసీ ప్రభుత్వ విలీనం, చట్టం నెం. 07 ఆఫ్ 2023 అమలు కోసం అవసరమైతే ఎలాంటి ప్రజాస్వామ్యబద్ధ ఉద్యమానికైనా బహుజన వర్కర్స్ యూనియన్ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేసింది.

# అధునాతన చికిత్సలో ఫ్లూయిడ్ మెకానిక్స్ కీలకం: ప్రొఫెసర్ ధర్మేంద్ర త్రిపాఠి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: బయోమెడికల్ పరిశోధనలో మెకానికల్ ఇంజనీరింగ్ కీలక పాత్ర పోషిస్తోందని, అధునాతన చికిత్సా విధానాల అభివృద్ధికి ఫ్లూయిడ్ మెకానిక్స్ ఎంతో దోహదపడుతోందని ఎన్ఐటీ-ఉత్తరాఖండ్ ప్రొఫెసర్ ధర్మేంద్ర త్రిపాఠి అన్నారు. హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'జీవ వ్యవస్థ లలో ద్రవ గతిశీలత విశ్లేషణ' అంశంపై నైపుణ్యోపన్యాసంలో ఆయన మాట్లాడారు. ద్రవ యంత్రశాస్త్రం ప్రాథమిక సూత్రాలు, ద్రవ స్థిరస్థితి, గతిశాస్త్రం, లామినార్, టర్బులెంట్ ప్రవాహాలు, బహుళ దశల ప్రవాహాలు, గణన పద్ధతులు వంటి అంశాలను ఆయన వివరించారు. అలాగే నాన్-న్యూటోనియన్ ద్రవాలు, నానోఫ్లూయిడ్స్, హైబ్రిడ్ నానోఫ్లూయిడ్స్, ద్రవ్యరాశి, ద్రవ్యవేగం, శక్తి నిత్యత్వ సూత్రాలను జీవ వ్యవస్థలలో ఎలా ఉపయోగిస్తున్నారో వివరించారు. ప్రసరణ, శ్వాసకోశ, జీర్ణ, మూత్ర, పునరుత్పత్తి వ్యవస్థల పనితీరును అర్థం చేసుకోవడంలో ద్రవ గతిశాస్త్రం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. కణితుల వల్ల ఏర్పడే అవరోధాలు, కణితి వృద్ధి, మెటాస్టాసిస్, క్యాన్సర్ చికిత్సలో ద్రవ యాంత్రిక శాస్త్రం పాత్రపై కూడా అవగాహన కల్పించారు. వ్యాధుల స్వరూపాన్ని అర్థం చేసుకోవడం, సమర్థవంతమైన చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడంలో ఈ




రంగం కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ప్రొఫెసర్ పి. శ్రీనివాస్, ప్రొఫెసర్ చిన్మయ ప్రసాద్ సమన్వయం చేశారు. విభాగాధిపతి డాక్టర్ జయప్రకాష్ శ్రీవాస్తవ, ప్రొఫెసర్ కె. మారుతి ప్రసాద్, ప్రొఫెసర్ ఎన్. వంశీకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డా.రావూరి భరద్వాజ పురస్కారాలు ప్రదానం : వివి రాఘవరెడ్డి




ముషీరాబాద్ మేజర్‌న్యూస్ :జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా.రావూరి భరద్వాజ జయంత్యోత్సవం ఘనంగా నిర్వహించారు. సాహితీవేత్త పరవస్తు లోకేశ్వర్‌కి డా.రావూరి భరద్వాజ పురస్కారం(రూ.10వేల నగదు అవార్డు), రావూరి కాంతమ్మ స్మారక సేవా పురస్కారాన్ని సంగీతవిద్వాంసురాలు హరిప్రియ (రూ.5వేల నగదు అవార్డు)లను ప్రదానం చేసారు. శ్రీవెంకటేశ్వర భక్తిఛానల్ పూర్వ సీఈఓ -డా.పాలకుర్తి మధుసూదనాచారి, నేటినిజం సంపాదకులు బైసదేవదాసు, కవయిత్రి కేతవరపు రాజ్యశ్రీ, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, డా.రావూరి భరద్వాజ-రావూరి కాంతమ్మ ట్రస్టు ధర్మకర్త జర్నలిస్టు రావూరి వెంకట కోటేశ్వరరావు, కవి, వ్యాఖ్యాన ప్రవీణ పెద్దూరి వెంకటదాసు అతిథులుగా హాజరయ్యారు. రావూరి సాహితీవైభవాన్ని వివరించారు. పురస్కార గ్రహీతలను అభినందించారు. కోమల సమన్విత కూచిపూడి నృత్యాలయం బాలలు శ్రీధృతి తిమ్మరాజు రామాయణ శబ్దం కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించింది. వివి రాఘవరెడ్డి(జీవీఆర్ ప్రధానకార్యదర్శి)ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి వారికి భారీగా హుండీ ఆదాయం

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములోని 102 రోజుల హుండీల ఆదాయము దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమీషనరు ఏ. చంద్ర శేఖర్, ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య పర్యవేక్షణలో సోమవారం లెక్కించారు. భక్తుల ద్వారా రూ.59,41,973/- (అక్షరాల ఏబది తొమ్మిది లక్షల నలుబది ఒక్క వేల తొమ్మిది వందల డెబ్బది మూడు రూపాయలు ), విదేశీ కరెన్సీ 172 యు.ఎస్. డాలర్లు, 10 ఆస్ట్రేలియా డాలర్లు, 102 మలేశియా రింగిట్స్, 135 ఉ.ఏ.ఇ.దిర్హాంస్ వచ్చినట్లు ప్రకటించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, వివిధ సేవా సంఘాల వారు పాల్గొన్నారు.



## మూడు రోజులపాటు బాగేశ్వర్ సర్కార్ శ్రీ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి దివ్య దర్బార్ బ్రోచర్ ఆవిష్కరణ




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనెల 17, 18, 19 తేదీల్లో బాగేశ్వర్ సర్కార్ శ్రీ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి దివ్య దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా భక్తుల కోసం మూడు రోజుల పాటు శ్రీ హనుమాన్ కథ ను భక్తులకు వివరిస్తారు. హైదరాబాద్‌లో తొలిసారి బాగేశ్వర్ సర్కార్ శ్రీ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి కార్యక్రమం నిర్వహించనున్నారు. బాగేశ్వర్ సర్కార్ శ్రీ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న మూడు రోజుల కార్యక్రమాల కోసం సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నిర్వాహకులు అంజనీ కుమార్ అగర్వాల్, సూర్య కమల్ గుప్తా, సంజయ్ అగర్వాల్, రాకేష్ జలాన్, రాకేష్ నర్సింగ్‌పురియా, సందీప్ మిత్తల్, ఘనశ్యామ్ అగర్వాల్, నవీన్ అగర్వాల్, పవన్ తిబ్రేవాల్, అంకిత్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, రూపేష్ అగర్వాల్, శుభమ్ అగర్వాల్ పాల్గొన్నారు.

## ఆర్కే సుమధుర స్వరాలు..

**10గంటలు..19మంది గాయకులు..108పాటలు..2 రికార్డులు సొంతం!**



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఓ పాటల విభావరికి ..అబ్దుల్ కలాం బుక్ ఆఫ్ రికార్డ్సు, నోబుల్ గ్లోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కింది. 2రికార్డులు సొంతం అయ్యాయి. ఆర్కే సుమధుర స్వరాలు-శీర్షికన 19మంది గాయనీ గాయకులు 108 పాటలను రోజంతా ఆలపించారు. గాయకుడు శరత్‌కృష్ణ, సింధు యూట్యూబ్ అధినేత గాయకుడు భార్గవరామ్, ,కృష్ణ, త్రినాథ్,రామ్‌కుమార్..సినీసంగీత విభావరిని నిర్వహించారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ సిటికల్చరల్‌సెంటర్‌లో ఈ వేడుక జరిగింది. ఉదయం 9గం.ల నుండి సాయంత్రం గం.6ః30వరకు సుమారు 10గంటల పాటు పాటల విందు జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న,సాహితీవేత్త శంకర్ నారాయణ, అంజనీకుమారి(యువతేజం ట్రస్టు-కలాం విజన్ నేషనల్ అడ్మిన్, విశ్వసాహితి తెలంగాణ ఉమెన్ చైర్‌పర్సన్),సి.నారాయణస్వామి, యువతేజం ట్రస్టు కలాం విజన్ అధినేత-కరిముల్లా అతిథులుగా పాల్గొని నిర్వాహకులను ప్రశంసించారు. 2రికార్డులను ప్రదానం చేసి అభినందించారు.

## 15న హైదరాబాద్‌కు కేంద్రమంత్రి రాందాస్ అత్వాలే రాక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 15న రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఐ) పార్టీ రాష్ట్ర కార్యకర్తల సమావేశానికి కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షుడు రాందాస్ అత్వాలే హైదరాబాద్ నగరానికి రానున్నాడని పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి సతీష్ , రత్న ప్రసాద్, ఉపాధ్యక్షుడు సచిన్ గౌడ్, లీగల్ సెల్ కన్వీనర్ రవి ప్రసాద్ గౌడ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. దేశ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ 45వ వర్ధంతి సందర్భంగా బషీర్బాగ్ చౌరస్తా లోని ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేశారు. అనంతరం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతనంగా 33 జిల్లాలకు నియమించిన అధ్యక్షులు, మండల అధ్యక్షులుకు ఆయన దిశా నిర్దేశం చేయనున్నట్లు చెప్పారు. పార్టీ పనితీరు, సభ్యత్వ నమోదు పై చర్చించనున్నట్లు తెలిపారు. అనంతరం అమీర్పేటలో ఏర్పాటుచేసిన పార్టీ నూతన కార్యాలయాన్ని ఈ సందర్భంగా అత్వాలే ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ : ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన పాత మల్కాజిగిరి, చింతలబస్తీ, బీజేఆర్ నగర్ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్,జీడి సంపత్ గౌడ్,వైనాల ప్రవీణ్, రాందాస్ సంతో ష్ ముదిరాజ్, ఇస్తారి, సత్యనారాయణ, సందీప్ గౌడ్, కొండగౌడ్, రవీందర్, భాస్కర్, ఏ కొండాచారి, ఫరూక్, అరుణ్ కుమార్, యూత్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, ఉపేందర్, ఎల్లేష్, నర్సింగ్ రావు, వీహెచ్ పీ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత దేశభక్తుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ : మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహోన్నత దేశభక్తుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం బీజేపీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా కాకతీయ నగర్ డివిజన్ పరిధిలోని వాయు పురి కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని, ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడు తూ, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం విశేషం గా కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియా డారు. దేశ ప్రయోజనాల కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ




కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆనంద్ గౌలికర్, మంగేష్, మల్లేష్, సుమలత, తిరుమల, సాయి సురేష్, సోమనాద్, వెంకటేష్, రమేష్, ప్రశాంత్, మల్లికార్జున్, రెడ్డి, ముకేశ్, నందు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన 'సైన్ లబాన్'

- లాంచ్ చేసిన హీరోయిన్ రాశి సింగ్
- ఒకేరోజు బేగంపేట, లక్డీకాపూల్, మలక్‌పేట్‌లో మూడు అవుట్‌లెట్ల ప్రారంభం
- ఈజిప్షియన్ డెజర్ట్స్‌కు నగరవాసుల నుంచి మంచి స్పందన



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : భారతదేశంలోనే తొలి ఈజిప్షియన్ డెజర్ట్ బ్రాండ్ 'సైన్ లబాన్' హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా అడుగుపెట్టింది. నగరంలోని బేగంపేట, లక్డీకాపూల్, మలక్‌పేట్ ప్రాంతాల్లో ఒకేరోజు మూడు అవుట్‌లెట్లను ప్రారంభిస్తూ సరికొత్త మైలురాయిని నెలకొల్పింది. ఈ గ్రాండ్ లాంచ్ కార్యక్రమానికి హీరోయిన్ రాశి సింగ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి అవుట్‌లెట్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాశి సింగ్ మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఈజిప్షియన్ డెజర్ట్ బ్రాండ్ 'సైన్ లబాన్' హైదరాబాద్‌కు రావడం చాలా ఆనందంగా ఉంది. కొత్త రుచులను ఆస్వాదించేందుకు హైదరాబాద్ ప్రజలు ఎప్పుడూ ముందుంటారు. ఇక్కడ అందుబాటులోకి వచ్చిన ఈ ప్రత్యేకమైన డెజర్ట్స్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయని నమ్ముతున్నాను. 'సైన్ లబాన్' టీమ్‌కు శుభాకాంక్షలు. ఈ బ్రాండ్ హైదరాబాద్‌లో గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

బ్రాండ్ ఫౌండర్స్ రిసియాస్, హాశిమ్, రిషద్ మాట్లాడుతూ, "రెండేళ్ల క్రితం కేరళలో 'సైన్ లబాన్'ను ప్రారంభించాం. నాణ్యమైన రుచి, వినూత్నమైన డెజర్ట్స్‌తో వినియోగదారుల ఆదరణను పొందుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 64 అవుట్‌లెట్లకు విస్తరించాం. ఇప్పుడు హైదరాబాద్‌లో మా సేవలను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇక్కడి ప్రజలు మా ప్రత్యేకమైన ఈజిప్షియన్ డెజర్ట్స్‌ను తప్పకుండా ఆదరిస్తారని విశ్వసిస్తున్నాం" అని తెలిపారు.

హైదరాబాద్ సిటీ పార్ట్‌నర్స్ గంగా విరాజ్, గంగా ధీరజ్ మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి ఈజిప్షియన్ డెజర్ట్ బ్రాండ్ 'సైన్ లబాన్'ను హైదరాబాద్‌కు తీసుకురావడం మా అదృష్టంగా భావిస్తున్నాం. బేగంపేట, లక్డీకాపూల్, మలక్‌పేట్ ప్రాంతాల్లో ఒకేసారి మూడు అవుట్‌లెట్లను ప్రారంభించడం ద్వారా నగరవాసులకు అంతర్జాతీయ స్థాయి డెజర్ట్ అనుభూతిని అందిస్తున్నాం. భవిష్యత్తులో నగరంలోని మరిన్ని ప్రాంతాలకు కూడా 'సైన్ లబాన్'ను విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అని వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర ప్రముఖులు, ఫుడ్ బ్లాగర్లు, డెజర్ట్ ప్రియులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులందరికీ నోరూరించే విభిన్నమైన ఈజిప్షియన్ స్వీట్లు, ప్రత్యేకమైన డెజర్ట్స్, రుచికరమైన హై-టీతో అర్ష్‌లింక్ స్ట్రాటజిక్స్ టీమ్ ఘన స్వాగతం పలికింది. అతిథులు వివిధ రకాల డెజర్ట్స్‌ను ఆస్వాదిస్తూ వాటి ప్రత్యేక రుచిని ప్రశంసించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "ఈజిప్ట్‌కు చెందిన సాంప్రదాయ, ప్రీమియం డెజర్ట్ రుచులను హైదరాబాద్ ప్రజలకు పరిచయం చేయడం ఎంతో గర్వంగా ఉంది. ఇప్పటివరకు నగరవాసులు రుచి చూడని ఎన్నో ప్రత్యేకమైన డెజర్ట్స్‌ను 'సైన్ లబాన్' ద్వారా అందుబాటులోకి తీసుకొస్తున్నాం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో అంతర్జాతీయ స్థాయి డెజర్ట్స్‌ను ఆస్వాదించే ఉత్తమ గమ్యస్థానంగా 'సైన్ లబాన్' నిలుస్తుంది" అని తెలిపారు.

# 11న మాదిరాజు సాహిత్య సంపుటాలు ఆవిష్కరణ

మాదిరాజు సంతోష్‌కుమార్(రసధుని), కే.యాదగిరి(విశ్వనాథ సాహిత్యపీఠం)సంయుక్త ప్రకటన...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : విశ్వనాథ సాహిత్యపీఠం, ఆచార్య మాదిరాజు రంగారావు 'రసధుని' సాహితీపరిషత్తు -సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త ఆచార్య మాదిరాజు రంగారావు (175కు పైగాసాహిత్య గ్రంథాలు రాసిన రచయిత)ప్రథమ వర్ధంతి ని పురస్కరించుకుని స్వేచ్ఛాకవిత్వం 11 సంపుటాలు, సాహిత్యవిమర్శ 2 గ్రంథాలు, విశ్వనాథ సాహిత్యపీఠం ప్రచురించిన సాహితీవైజయంతి -గ్రంథాల ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నారు. ఈనెల 11న సా.5గం.లకు బేగంపేట రెసిడెన్సీ హాల్, గ్రీన్‌పార్కు హోటల్ , గ్రీన్‌ల్యాండ్స్‌లో నిర్వహిస్తున్నారు. పాట్నా హైకోర్టుపూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి, విశ్వనాథ సాహిత్యపీఠం అధ్యక్షులు డా.వెల్చాల కొండలరావు,ఏపీ అధికారభాషా సంఘం అధ్యక్షులు పి.విజయ్‌బాబు అతిథులుగా హాజరవుతారని డా.మాదిరాజు సంతోష్‌కుమార్(మాదిరాజు రంగారావు పుత్రులు ), ఆచార్య కె.యాదగిరి(సదస్సు కన్వీనర్).. ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యులు,ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య పిల్లలమర్రి రాములు, డా.నాళేశ్వరం శంకరం, ఆచార్య అనుమాండ్ల భూమయ్య, జస్టిస్ మంగారి రాజేందర్ జింబో, ఆచార్య భమిడిపాటి విశ్వనాథ్, డా.ఎల్ఎస్ఆర్ ప్రసాద్, శంకరనారాయణ, డా.వైదేహి శశిధర్...తదితర 20మందికి పైగా దిగ్గజసాహితీవేత్తలు పాల్గొని మాదిరాజు సాహిత్యం, వ్యక్తిత్వం-విశిష్టతలపై ప్రసంగిస్తారని మాదిరాజు సంతోష్‌కుమార్ , కె.యాదగిరి(సదస్సు కన్వీనర్ సభానిర్వాహకులు) ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. మాదిరాజు రంగారావు కుమార్తెలు- దేవులపల్లి హరిత, డా.మాదిరాజు చరితలు ప్రసంగిస్తారని తెలిపారు.

# 'త్రిశక్తి సేవ సమితి' సేవానిరతి అభినందనీయం : క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : 'త్రిశక్తి సేవ సమితి' సేవానిరతి అభినందనీయమని వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్‌క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని తాళబస్తీప్రభుత్వ స్కూల్లో 'త్రిశక్తి సేవ సమితి'ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హజరై 250 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, స్కేల్స్ తో పాటు ఇతర స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు.

# జంపిన్‌తో ఫ్యామిలీ ప్యాక్ విభాగంలోకి రస్నా..

## రూ.1,000 కోట్ల మార్కెట్‌ను లక్ష్యంగా కొత్త ఉత్పత్తి




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్‌స్టంట్ బెవరేజెస్ తయారీ సంస్థ రస్నా తన రెడీ-టు-డ్రింక్ (ఆర్టీడీ) ఫ్రూట్ బెవరేజ్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరిస్తూ జంపిన్ 1-లీటర్ ఫ్యామిలీ సైజ్ టెట్రా ప్యాక్ను దేశవ్యాప్తంగా మార్కెట్లోకి విడుదల చేసింది. భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ప్రీమియం రెడీ-టు-డ్రింక్ (ఆర్టీడీ) ఫ్రూట్ నెక్టర్ విభాగంలో సుమారు రూ.1,000 కోట్ల మార్కెట్ అవకాశాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కొత్త ఉత్పత్తిని ప్రవేశపెట్టినట్లు సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా రస్నా ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ చైర్మన్ పిరుజ్ ఖంబట్టా మాట్లాడుతూ, "భారతీయ వినియోగదారులకు అంతర్జాతీయ ప్రమాణాల ఫ్రూట్ బెవరేజెస్‌ను సరసమైన ధరలో అందించడమే జంపిన్ లక్ష్యం. ఈ భాగస్వామ్యంపై టెట్రా పాక్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ క్యాసియో సిమోయిస్ మాట్లాడుతూ భారతీయ వినియోగదారులు నాణ్యమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన పానీయాలను కోరుకుంటున్నారు. జంపిన్ 1-లీటర్ టెట్రా ప్యాక్ ఆ అవసరాలను తీర్చేలా రూపొందించబడింది. రస్నాతో కలిసి దేశవ్యాప్తంగా ఈ ఉత్పత్తిని అందించడం ఆనందంగా ఉంది. భారత్‌లో తయారైన ప్యాకేజింగ్ సొల్యూషన్స్ ద్వారా దేశీయ ఆహార, పానీయ పరిశ్రమ అభివృద్ధికి మేము తోడ్పడుతున్నాం" అని తెలిపారు. పిల్లలకు పోషకాహారంతో కూడిన పానీయాలు అందించాలనుకునే తల్లిదండ్రులు, అలాగే విటమిన్‌లతో కూడిన హైడ్రేషన్ కోరుకునే పట్టణ ప్రాంత ఉద్యోగులను లక్ష్యంగా పెట్టుకున్నారు. లీచీ, మిక్స్‌డ్ ఫ్రూట్, ఆరెంజ్ ఫ్లేవర్లలో అందుబాటులో ఉన్న ఈ శ్రేణిలో విటమిన్ జతో పాటు 10 ముఖ్యమైన విటమిన్లు ఉన్నాయి.

# ప్రజావాణిలో ప్రజా సమస్యలపై సీఎంసీ కమిషనర్ జి.సృజన సమీక్ష

## ప్రజావాణిలో 52 ఫిర్యాదులు.. సత్వర పరిష్కారానికి కమిషనర్ ఆదేశాలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పౌరులు తమ సమస్యలు, వినతులు, సూచనలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని శాఖాధిపతులతో కలిసి కమిషనర్ జి.సృజన సమీక్షించి, సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 52 ఫిర్యాదులు అందాయి.వాటిలో టౌన్ ప్లానింగ్ శాఖకు 42, ఇంజనీరింగ్ శాఖకు 9, ఎంటమాలజీ (దోమల నియంత్రణ) శాఖకు 1 ఫిర్యాదు అందినట్లు అధికారులు తెలిపారు.ప్రతి ఫిర్యాదును ప్రత్యేక లిలిగ్రీవెన్స్ ఐడీ (+తీఅవఋఅఎవ ×ఇ)లిలితో నమోదు చేయడంతో పాటు ట్రాకింగ్ లింక్‌ను కూడా అందుబాటులో ఉంచారు. దీంతో ఫిర్యాదుదారులు తమ వినతి పురోగతిని ఎప్పటికప్పుడు పారదర్శకంగా తెలుసుకునే అవకాశం కల్పించినట్లు అధికారులు పేర్కొన్నారు.ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిగణించి, సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, సమయానుకూల సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# పాతబస్తీలో వికసిస్తున్న గులాబీ

## పుస్తె శ్రీకాంత్... అలీ మస్కతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



చార్మినార్, మేజర్ న్యూస్: ఎంఐఎం కంచుకోట పాతబస్తీలో గులాబీ పార్టీ వికసిస్తోంది. బీఆర్ఎస్ నేత హైదరాబాద్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి పుస్తె శ్రీకాంత్... చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ అలీ మస్కతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పుస్తె శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి తెలంగాణ భవన్లో పార్టీలో చేరారు. ఇదే సందర్భంలో అలీ మస్కతి ఆధ్వర్యంలో సాగిన మరో ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్తమ్ కొరారి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కనకదుర్గ నృత్య విభావరి సంస్థ 44వ వార్షికోత్సవ వేడుకలు కనకదుర్గ నృత్య విభావరి పేరిట భరతనాట్య నృత్య ప్రదర్శన రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోలేటి దామోదర్ గుప్తా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనకదుర్గ నృత్య విభావరి ఆధ్వర్యంలో విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాటక కళాపరిషత్ అధ్యక్షులు, డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండల రావు, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ లాంగ్వేజ్ అండ్ ఆర్ట్స్ డీన్ డా. వనజ ఉదయ్ , సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ వ్యవస్థాపకురాలు పద్మ కళ్యాణ్, యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ కుసుమ కమలా రత్నం మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్స్ డా. కుసుమ భోగరాజు, ప్రిన్సిపల్ రెహానా ఖాన్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు కనకదుర్గ నృత్య విభావరికి శిష్యులు ప్రదర్శించిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కనకదుర్గ నృత్య విభావరి డైరెక్టర్ లయన్స్ నిర్మలా ప్రభాకర్ సభను సమన్వయం చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు బేబికి ఘన సన్మానం



సనత్‌నగర్,మేజర్ న్యూస్: విద్యాశాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పలుమార్లు ప్రభుత్వ పురస్కారాలు అందుకున్న పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు సి. బేబికి సనత్‌నగర్ డివిజన్ సుభాష్‌నగర్ వాసులు సోమవారం ఆత్మీయంగా సన్మానం నిర్వహించారు.ఆమెకు జ్ఞాపికను అందజేసి సేవలను కొనియాడారు.1989లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన సి. బేబి 36 సంవత్సరాల 8 నెలల పాటు సైన్స్ ఉపాధ్యాయురాలిగా సేవలందించారు.హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో విధులు నిర్వహించిన ఆమెకు విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం మూడు పర్యాయాలు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డులు ప్రదానం చేసింది.ఈ సందర్భంగా బేబి మాట్లాడుతూ పదవీ విరమణతో తన సేవలు ముగిసిపోలేదని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తూ విద్యా సేవను కొనసాగిస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆమె తల్లి సి. సత్యవతి, డాక్టర్ విజయ, సురేష్, ఎం. రాధాకృష్ణ, సుధాకర్, సతీష్‌తో పాటు కాలనీవాసులు పాల్గొని ఆమెను అభినందించారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధనకు జీవితంతం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సీతాఫలమండి డివిజన్‌లోని బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ కార్పొరేటర్ సామల హేమ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామల హేమ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజికంగా వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప ప్రజానాయకుడని అన్నారు. దేశ నిర్మాణంలో, ప్రజాస్వామ్య బలోపేతంలో, సామాజిక సమానత్వ సాధనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చేపిన సమానత్వ మార్గం, సేవా భావం, రాజ్యాంగ విలువల పరిరక్షణ పట్ల ఉన్న నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, ప్రసాద్, లలిత, శ్యామల, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలకు ప్రాధాన్యతనిద్దాం – చేనేత కళను, కార్మికులను కాపాడుకుందాం

## ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు, హస్తకళలను ఆదరించడం ద్వారా కళను, కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు ఆకాంక్షించారు. అందానికి, హుందాతనాన్ని అందించే చేనేత వస్త్రాలకు కాలనీల వాసుల నుంచి మంచి స్పందన ఉంటుందని వారు తెలిపారు. వనస్థలిపురం గణేష్ టెంపుల్ – రైతు బజార్ రహదారిలోని వనస్థలి కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) కు వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తుంది. నాణ్యమైన చేనేత వస్త్రాలు, బ్రాండెడ్ దుస్తులు, హస్తకళా కళాకృతులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉండడంతో వినియోగదారులు ఎగ్జిబిషన్‌లో సందడి చేస్తున్నారు. కార్మికులు తాము స్వయంగా తయారు చేసిన వస్త్రాలు, కళాకృతులను మేళాలో అందుబాటులో ఉంచారని, వస్త్ర ప్రియుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన చేనేతవస్త్రాలు, బ్రాండెడ్ దుస్తులు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలని మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్‌ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు ఇతర అందమైన, నాణ్యమైన కళాకృతులు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు.




# ఘనంగా డాక్టర్ నారి ఛారిటబుల్ ట్రస్ట్ 3వ వార్షికోత్సవం

## "ట్రూ చేంజ్ మేకర్ అవార్డ్స్--2026" ప్రదానం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి ; డాక్టర్ నారి ఛారిటబుల్ ట్రస్ట్ 3వ వార్షికోత్సవాన్ని గాంధీ మెడికల్ కాలేజ్ అలుమ్ని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి 200 మందికి పైగా వైద్యులు, వివిధ ఆసుపత్రుల సీ ఈ ఓ లు పారిశ్రామికవేత్తలు, సామాజిక సేవకులు, వాలంటీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన 30 మంది వైద్యులు మరియు పారిశ్రామికవేత్తలకు ప్రతిష్టాత్మకమైన "డాక్టర్ నారి ఎక్సలెన్స్ -- ట్రూ చేంజ్ మేకర్ అవార్డు 2026" ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి డా. అమితా రాణి, డా. పల్లవి గుప్తా, డా. విజయభాస్కర్, డా. ఉమాకాంత్ గౌడ్, శుభమ్ రవి, టీమ్ లవ్ ఎల్డర్లీ, ప్రగతి రిసార్ట్స్ సీ ఈ ఓ జీ బి కే రావు , ప్రైమ్ 9 సీ ఈ ఓ వెంకటేశ్వర్లు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వీరిని డాక్టర్ నారి సేవా కార్యక్రమాలకు అందించిన సహకారానికి గుర్తింపుగా ఘనంగా సన్మానించారు.డాక్టర్ నారి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. ఎన్. కీర్తన యాదవ్ , సుజాత యాదవ్ సంస్థ మూడు సంవత్సరాల సేవా ప్రస్థానాన్ని వివరించారు. త్వరలో ప్రారంభించనున్న "డాక్టర్ నారి దాదా-దాదీ కేర్" కార్యక్రమం ద్వారా వృద్ధులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించనున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రభుత్వ పథకాలకు అర్హత లేక, ప్రైవేట్ వైద్యం భరించలేని మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను సరసమైన ధరల్లో అందించేందుకు "మిస్సింగ్ మిడిల్" అనే వినూత్న కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. డా. ఎన్. కీర్తన యాదవ్ మరియు సుజాత యాదవ్ నాయకత్వంలో ప్రస్తుతం 300 మందికి పైగా వైద్యులు, 1000 మంది వాలంటీర్లతో డాక్టర్ నారి ఛారిటబుల్ ట్రస్ట్ ఆరోగ్య సేవలు, మహిళా సాధికారత, యువత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో టీమ్ మెడ్‌విజన్ విశేష సహకారం అందించింది.

# కేఎం. పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్‌పల్లిలో ఉన్న కేఎం. పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాల వేదికగా ఇంటర్మీడియట్ వొకేషనల్ బోర్డు ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొట్టు బొట్టు నీరు కలసి నదిగా మారినట్లే, చిన్న ఉద్యోగంతో ప్రారంభమైన ప్రయాణం క్రమంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని, యువత తమ తొలి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కేఎం. పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాల చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులకు విద్య అందిస్తూ, జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ వొకేషనల్ విద్యాభివృద్ధికి సహకరిస్తున్న జేఈటీఎల్, ఏవీ రావు పవనపుత్ర ఎంటర్‌ప్రైజెస్తో పాటు ఈ కార్యక్రమానికి తోడ్పాటునందించిన అన్ని సంస్థలు, దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన యువత సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇటువంటి జాబ్ మేళాలు యువతకు ఉపాధితో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాదిని వేస్తాయని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 30 ప్రముఖ కంపెనీలు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేశాయి. అనంతరం ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీస్లో ఉద్యోగాలకు ఎంపికైన నలుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఐఈఓ కుషాన్, ఇంటర్మీడియట్ వొకేషనల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రటరీ జోష్నా, ఆర్డీఎస్ఐఈ ఏడీ ఉషేంద్ర, కుత్బుల్లాపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, మల్కాజ్గిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా, కూకట్‌పల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, దాతలు బి. సాయి కుమార్, ఏవీ. రావు, వెలుగు ట్రస్ట్ ఫౌండర్ నారాయణరావు, మాజీ కౌన్సిలర్లు ఎలుగారి సత్యనారాయణ, భరత్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, సగ్గడి పద్మారావు, నాయకులు సగ్గడి శ్రీనివాస్, నాయి కోటి శ్యామ్, అధ్యాపకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా న్యూ మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటి ప్రమాణ స్వీకారోత్సవం

### సభాధ్యక్షుడిగా వ్యవహరించి ప్రమాణం చేయించిన జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్

### ఏకగ్రీవంగా జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం శివారు సాహెబ్‌నగర్ డివిజన్ పరిధిలోని న్యూ మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కమిటి గౌరవాధ్యక్షులుగా ఎస్.కె ఆహ్మద్ హుస్సేన్, అధ్యక్షులుగా కె. విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా యు. నరసింహ, కోశాధికారిగా సి.హెచ్. అనిల్, కార్యవర్గ సభ్యులుగా జిలాని, సలహాదారులుగా ఎస్.ఎన్ షరీఫ్, సత్యనారాయణ,సంతోష్‌లు ఎన్నిక కాగా వీరందరితో న్యూమారుతినగర్ కాలనీ గణేష్‌మండపం వేదికగా ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి సభాధ్యక్షుడుగా జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ హాజరై ప్రమాణం చేయించారు. కనుల పండువగా జరిగిన ఈ ప్రమాన స్వీకారోత్సవ కార్యక్రమానికి సాహెబ్‌నగర్ డివిజన్‌లోని పలు కాలనీల ప్రముఖులు, ప్రతినిధులు హాజరయ్యారు. కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీమతి కె. విజయలక్ష్మి, మాట్లాడుతూ రాజకీయాలకు, వర్గ పోరుకు తావివ్వకుండా కాలనీ కనీస అవసరాలైన భూగర్భ డ్రైనేజీ,రోడ్లు, వీధి దీపాలు తదితర సౌకర్యాలను సాధించుకుంటూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు కాలనీ వాసుల, తోటి కమిటి సభ్యుల సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. గాయత్రినగర్ ఫేస్ - 4 అధ్యక్షులు మనోజ్ గౌరిశెట్టి మాట్లాడుతూ కాలనీకి అవసరమైనటువంటి కనీస అవసరాలను, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహాయ సహకారాలతో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికల సందర్భాలలో ప్రలోభాలకు గురి కాకుండా పార్టీలకు అతీతంగా సరైనటువంటి అభ్యర్థులను ఎన్నుకోవాలని, కాలనీ సంక్షేమం లక్ష్యంగా విభేదాలకు తావివ్వకుండా ఐక్యమత్యంగా ముందడుగు వేయాలని కార్యక్రమం సమన్వయ కర్త, బ్లడ్ క్రాస్ సొసైటీ సిఈఓ డాక్టర్ విజయ్‌కుమార్ పిలుపనిచ్చారు. గాయత్రినగర్ ప్రతినిధి శ్రీ మతి నీనాభవాని మాట్లాడుతూ వేరే ప్రాంతాల నుంచి శివారు కాలనీల నిర్మానుష్య ప్రాంతాలకొచ్చి మధ్యం, గంజాయి సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి అడ్డుకట్ట వేయాలన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి కాలనీ, ఫేజ్ - 1 గాయత్రినగర్ ఫేజ్-3, శ్రీ వెంకటేశ్వర కాలనీ, పి.వి.ఆర్ కాలనీ ప్రముఖులు, ప్రతినిధులు గూడూరు వెంకటేష్, సోమయాజులు, వెంకటేశ్వర్‌రావు, రాధా విష్ణుమోహన్, రాజుగౌడ్, పి. కృష్ణ, ఉషారాణి, గౌరీశంకర్, దుర్గామంగపతి, పావనికిరణ్, జి. రాము తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

### లైఫ్ లిఫ్ట్ సొసైటీ సేవా కార్యక్రమం

### ముఖ్య అతిథిగా మందా జగన్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: లైఫ్ లిఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం 100 మంది పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా మంగ జగన్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాభివృద్ధికి చేయూతనందించడమే నిజమైన సామాజిక సేవ అని అన్నారు. విద్య ప్రోత్సాహం, సామాజిక బాధ్యత వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లిఫ్ట్ సొసైటీ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'కవన హననం' తో ముందుకు వస్తున్న 'చొల్లేటి'..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ సంఘం రాష్ట్రప్రధానకార్యదర్శి, సంఘసేవకులు 'సాహిత్యరత్న' చొల్లేటి కృష్ణమాచార్యులు (ఓరుగల్లు) తన 6వ గ్రంథం 'కవన హననం'తో ముందుకు వస్తున్నారు. వివిధ దిన పత్రికలలో వ్యాసాలు,కవితలను ఈ పుస్తకంతో ఆయన సాహితీలోకానికి లోకార్పణ చేయనున్నారు. ఈమేరకు ఆయన ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు చొల్లేటి రచనలు ఇవే-నీరాజనం2002, విశ్వకర్మ పురాణం-ఉపనిషత్తుల సంకలనం2009, అమరవీరులకు స్వర్ణాక్షరి నివాళి, ఆచార్యనాగార్జున విశ్వబ్రాహ్మణ -చారిత్రాత్మక నవల2023, విశ్వశిల్పి రామప్ప రమణీయ శిల్పకళానవల 2024, కవన హననం కవితాశిల్పాలు 2026...లీడ్ ఫౌండేషన్ వారి లీడ్ ఎక్సెలెన్స్ అవార్డును ఇటీవలే ఆయన అందుకున్నారు. విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ఉపసభాపతిగా చొల్లేటి కృష్ణమాచార్యులు వ్యవహరిస్తున్నారు.

# మూగ జీవాలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు

### జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డా. ప్రవీణ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వరల్డ్ జూనోసెస్ డేను పురస్కరించుకుని సోమవారం నారాయణగూడ వెటర్నరీ ఆసుపత్రిలో 800 మూగ జీవాలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు ఇవ్వడం జరిగిందని జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డా. ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ప్రతి ఏటా జూలై,6న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకునే "వరల్డ్ జూనోసెస్ డే" సందర్భంగా నారాయణగూడలోని సూపర్ స్పెషాలిటీ పశు వైద్యశాలలో పెద్ద ఎత్తున ఉచిత యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూనోటిక్ వ్యాధులు (జంతువులనుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులు)పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ ఇమ్యూనోలాజికల్స్ లిమిటెడ వైస్ ప్రెసిడెంట్ ఎస్. శోభన్‌బాబు, పలువురు వైద్యులు పాల్గొన్నారు. వీరితోపాటు సూపర్ స్పెషాలిటీ వెటర్నరీ హాస్పిటల్ సూపరింటెండెంట్,అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఆర్.సురేఖ,ఆసుపత్రి సిబ్బంది,పశు వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాలనుంచి ప్రజలు తమ పెంపుడు జంతువులను తీసుకుని రావడంతో టీకాలు వేయడం జరిగిందని, పెంపుడు జంతువుల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించిన బాలీవుడ్ నటుడు సంజయ్ దత్



హైదరాబాద్:మేజర్ న్యూస్: ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ను సందర్శించారు. హాస్పిటల్‌కు చేరుకున్న ఆయనకు ఆసుపత్రి ఛైర్మన్, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణతో పాటు ట్రస్టు బోర్డు సభ్యులు నారా బ్రాహ్మణి, జె.ఎస్.ఆర్ ప్రసాద్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఉన్న స్వర్గీయ నందమూరి బసవతారకం, నందమూరి తారక రామారావు విగ్రహాలకు సంజయ్ దత్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. రోగులు, చిన్నారులతో సంభాషణ; గతంలో స్వయంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ తో పోరాడి గెలిచిన సంజయ్ దత్, ఆసుపత్రిలోని పెట్ సిటి, రేడియేషన్ విభాగం, బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ విభాగం, పీడియాట్రిక్ (చిన్న పిల్లల) వార్డులను పరిశీలించారు. అక్కడ అందుబాటులో ఉన్న వైద్య వసతులను నిపుణులైన వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వివిధ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను కలిసి, వారి యోగక్షేమాలను విచారించి మనోధైర్యాన్ని నింపారు. పీడియాట్రిక్ వార్డులోని చిన్నారులకు పండ్లు, బహుమతులు పంపిణీ చేశారు. సంజయ్ దత్‌కు ఘన సత్కారం;

ఈ సందర్భంగా ఆసుపత్రి ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి జ్ఞాపిక (మొమెంటో) తో పాటు శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమను ఆయనకు బహుమతిగా అందజేశారు.

**క్యాన్సర్‌పై పోరాటానికి మనోధైర్యం ముఖ్యం: సంజయ్ దత్..** ఈ సందర్భంగా సంజయ్ దత్ మాట్లాడుతూ క్యాన్సర్‌తో పోరాడటానికి అన్నింటికంటే ముందు మనోధైర్యం చాలా అవసరం. మా అమ్మ క్యాన్సర్‌తోనే కన్నుమూశారు. కొన్ని ఏళ్ల క్రితం నేను కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడ్డాను, కానీ సరైన చికిత్సతో కోలుకున్నాను. క్యాన్సర్ వస్తే భయపడాల్సిన పనిలేదు. ప్రస్తుతం ఎంతో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. వ్యాధి లక్షణాలు లేదా అనుమానం వస్తే వెంటనే పరీక్షలు చేయించుకుని, త్వరితగతిన చికిత్స ప్రారంభిస్తే దీనిని పూర్తిగా నయం చేసుకోవచ్చు" అని పిలుపునిచ్చారు. బాలకృష్ణ నేతృత్వంలో ఈ ఆసుపత్రి ఎందరో రోగులకు దిక్సూచిగా నిలుస్తోందని, ఇక్కడి వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలు అభి నం దనీయమని కొనియా డారు.



ప్రపంచ స్థాయి వైద్యమే మా లక్ష్యం: నంద మూరి బాలకృష్ణ ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ... తన తల్లి స్మారకార్థం స్థాపించిన ఈ క్యాన్సర్ ఆసుపత్రి వెనుక ఉన్న ఆశయాలను వివరించారు. నేడు ఈ సంస్థ దేశంలోనే అత్యున్నత శ్రేణి క్యాన్సర్ చికిత్సా కేంద్రంగా ఎదిగిందని, ఎందరో రోగులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అ ం ది స్తో ం ద ని గణాంకాలతో సహా ే ప ర్కొ న్నా ం ం . ఎ ప్ప టి క ప్ప డ ం అత్యాధునిక డయాగ్నస్టిక్ పరికరాలు, రేడియేషన్ సాంకేతికత, రోబోటిక్ ఆపరేషన్ సిస్టమ్స్ మరియు ప్రపంచ స్థాయి ల్యాబొరేటరీలను అందుబాటులోకి తెస్తున్నామని, భవిష్యత్తులో దీనిని గ్లోబల్ ల్యాండ్‌మార్క్‌గా తీర్చిదిద్దుతామని బాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. టి.ఎస్. రావు, సీఓఓ రావి శ్రీనివాసరావు, మెడికల్ సూపరింటెండెంట్ డా. ఫణి కోటేశ్వర రావులతో పాటు వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ మర్యాదపూర్వక కలయిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డా. నవీన్ నికోలస్ , జాయింట్ డైరెక్టర్ నర్సమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన ఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ సెంట్రల్ ఫోరం ప్రతినిధులు. హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్ , ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఫక్రుద్దీన్ అహ్మద్ , ఉపాధ్యక్షులు ఎం. భాస్కర్ , ఆర్. అశోక్ ల ఆధ్వర్యంలో ఫోరం ప్రతినిధులు అధికారులను కలిసి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల స్కూల్ ఎడ్యుకేషన్ శాఖలో అర్హులైన సూపరింటెండెంట్లకు 7 అసిస్టెంట్ డైరెక్టర్ (ఏ డి) పదోన్నతులు మంజూరు చేసి, వారి అర్హతలు, సీనియారిటీకి అనుగుణంగా పోస్టింగ్‌లు కల్పించినందుకు డైరెక్టర్ కు, ఉద్యోగుల సేవా సంబంధిత అంశాల పరిష్కారంలో జాయింట్ డైరెక్టర్ అందిస్తున్న సహకారం, సమర్థవంతమైన పరిపాలనను కొనియాడుతూ ఫోరం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోదమ్మ, రమేష్, దుర్గభవాని, ఫోరం ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ, ఫెరోజ్ అహ్మద్, పబ్లిసిటీ సెక్రటరీ శ్రీనివాస్, పబ్లిసిటి సెక్రటరీ అరుణ జ్యోతి, ఈసీ సభ్యుడు యోగి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సుగుణ రెడ్డి, సతీష్, అల్తాఫ్, హాఫీజ్, సీతారాం, సాయి, వేణు, అనిల్, సామియుల్లా, ఉమేష్, పరమేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన ఒడిస్సీ, భరతనాట్యం ప్రదర్శనలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఒడిస్సీ, భరత నాట్య నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కోల్‌కతా నుంచి విచ్చేసిన ప్రముఖ ఒడిస్సీ నృత్య కళాకారులు సబార్నిక్ దే తన అద్భుత నృత్య ప్రదర్శనతో అలరించారు. మంగళాచరణ్, హంసధ్వని పల్లవి, జయదేవ అభినయ, మోక్షం అంశాలను హావభావాలు, అభినయంతో సమన్వయం చేస్తూ ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. అనంతరం సంతోష్ కుమార్ తమంగ్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనను అందించింది. గణపతి కౌతువం, సరస్వతి శబ్దం, నాటనం ఆదినార్, ఆనంద నాటనం ప్రకాశం, దేవి కీర్తనం, చంద్రమువలె, జావళి వంటి నృత్యాంశాలను దివ్య నితిన్, భావన, హరిణి, హర్షిత, లక్ష్మి కార్తీక్, మౌనిక, యోహాన, ఉర్విజ, సౌమ్య, సోమా, రుచిత తదితర కళాకారులు సమన్వయంతో ప్రదర్శించి ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కళాభిమానులు హాజరై కళాకారులను అభినందించారు.



# ఓటరు జాబితా సవరణలో పారదర్శకత పాటించాలి: మారబోయిన రవి యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని లింగంపల్లి, నెహ్రూ నగర్, గోపి నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ాజూవషెఋశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఱశీఅ--ా×=) కార్యక్రమాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీూలు)తో మాట్లాడిన ఆయన, ఓటరు నమోదు ఫారాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు కి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని కోరారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియలో అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ నియోజకవర్గం, మెట్టుగూడ డివిజన్‌లో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ అవగాహన కార్యక్రమం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ పై ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ ఆదేశాల మేరకు ఈ రోజు మెట్టుగూడ డివిజన్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ నెం.120, 121, 122, 123, 124 పరిధిలోని విజయపురి కాలనీ, రాజా రోహిత్ అపార్ట్‌మెంట్ మరియు పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఆయన బిఎల్‌వో శివ కుమార్ గారితో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ అబ్దుల్ భాయ్ కాంగ్రెస్ నాయకులు ప్రీత్వి రాజ్, అరుణ్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



# సీతాఫలమండి డివిజన్, ఎస్ఐఆర్ పట్ల నియోజకవర్గంలో ఎన్యుమరేషన్ ప్రక్రియలో అవకతవకలు

## ఓటర్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎస్ఐఆర్ పట్ల నియోజకవర్గ పరిధిలో ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించామని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ, సీతాఫలమండి డివిజన్‌లోని చాలా పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు ఎలా నింపాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు నలుగురు అసిస్టెంట్‌లతో నాయకుల ఇళ్లకు కార్లలో వెళ్లి, విందులలో పాల్గొని, ఫోటోలకు ఫోజులిస్తూ ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని చెప్పుకోవడం తప్ప బస్తీల్లోకి వెళ్లి ప్రజలకు సరైన పర్యవేక్షణ చేయడం లేదని స్థానిక ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సరైన అవగాహన కల్పించడకుండా కేవలం కాగితాలపైనే ప్రచారం చేస్తున్నారని ఆరోపించిన ఓటర్లు, వెంటనే సంబంధింత అధికారులు బూత్ స్థాయిలో పర్యటించి ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం నింపే విధానంపై స్పష్టమైన అవగాహన కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఈశ్వరమ్మ యాదవ్‌కు జనప్రియ హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శుభాకాంక్షలు

**పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించిన అసోసియేషన్ ప్రతినిధులు**

**అమ్మ ఆధ్యాత్మిక సేవలకు మంచి గుర్తింపు : పవన్‌కుమార్ గుప్తా**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రంగా శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మినరసింహస్వామి ఆలయ పాలకమండలి డైరెక్టర్‌గా నియమితులైన పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ ను వనస్థలిపురం జనప్రియ హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పవన్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు ఆదివారం సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అదజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వేత్తగా పలు దేవాలయాకు చైర్మన్‌గా సేవలు అందించిన ఈశ్వరమ్మ యాదవ్ యాదాద్రి బోర్డు డైరెక్టర్‌గా మరింత సేవలు అందిస్తుందని పవన్‌కుమార్ గుప్తా ఆకాంక్షించారు. వనస్థలిపురం,మన్సూరాబాద్ పాంతంలో అనేక దేవాలయాలు నిర్మించడంతో పాటు వనస్థలిపురం సాయిబాబా దేవాలయం చైర్మన్‌గా, ప్రసిద్ధి గాంచిన కర్మన్‌ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్‌గా, వనస్థలిపురంలోని శ్రీ దుర్గాదేవి ఆలయం గౌరవ అధ్యక్షురాలుగా విశిష్ట సేవలు అందించిన ఈశ్వరమ్మ యాదవ్ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో విశిష్టమైనవని, అంతటి సుదీర్ఘ అనుభవం ఉన్న అమ్మ ఈశ్వరమ్మ యాదవ్ యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ట్రస్టీ బోర్డు డైరెక్టర్‌గా తన బాధ్యతలను మరింత విజయవంతంగా నిర్వహిస్తు స్వామి వారి సేవలో విశిష్ట సేవలు అందిస్తారని ఈ సందర్భంగా పవన్ కుమార్ గుప్తా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోచబోయిన సురేష్, కాలనీ ప్రధాన కార్యదర్శి సురేంద్రకులకర్ణి, కోశాధికారి వినయ్‌కుమార్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, సంయుక్త కార్యదర్శి నవీన్‌కుమార్, బ్రహ్మచారి, కమిటి సభ్యులు వినోద్ దేశ్‌పాండే, సాంబశివరావు, సత్యనారాయణ, రాములు, ఆలయ కమిటి చైర్మన్ పి.వి. నరసింహారావు, వెంకట్‌రావు, కులకర్ణి, శాంతశ్రీ, సరస్వతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# తీగుళ్ల ధన్విక్ గౌడ్ జన్మదిన వేడుకల్లో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ మనుమడు తీగుల్ల ధన్విక్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం సీతాఫలమండి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో బహుమతిగా చిరునవ్వు కార్యక్రమం నిర్వహించి స్కూల్ బ్యాగులను ఆయన తల్లిదండ్రులు స్కూల్ బ్యాగులను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సీతాఫలమండి ప్రభుత్వ పాఠశాలకు మంచి భవనాలను నిర్మించి విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు కృషి చేసాతమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్, కార్యక్రమ సమన్వయకర్త రాజ సుందర్, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈనెల 7న బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**డా. శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ జయంతి కార్యక్రమంలో వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్మరణ పక్ష కార్యక్రమంలో భాగంగా ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వనిపల్లి మాట్లాడుతూ డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు ప్రతి కార్యకర్తలకు స్పూర్తి అని, ఆయన చూపిన జాతీయ వాద మార్గంలో నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈనెల 7వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ఎల్బీనగర్‌లోని వన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే జిల్లా కార్యవర్గ సభ్యుల ముఖ్య సమావేశానికి సమయానికి హాజరై విజయవంతం చేయాలని వనిపల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బొల్లం యశ్పాల్‌గౌడ్, బండారి భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్‌రెడ్డి, చెన్నకెశవరెడ్డి, శ్రీ మతి శ్రీదేవి రెడ్డి, నూకల పద్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్, నందికొండ గీతారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు కేసిరెడ్డి పద్మారెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్‌యాదవ్, జిల్లా కమిటి సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు చెక్కులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాజీవ్ రహదారి ఎస్‌హెచ్-01 ఏలివేటెడ్ కారిడార్‌కు సంబంధించిన భూ నిర్వాసితులకు చెక్కులను అందజేయడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏడుగురు భూ నిర్వాసితులకు నష్ట పరిహారంకింద చెక్కుల పంపిణీలో భాగంగా సుమారు నాలుగున్నర కోట్ల రూపాయాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు చెక్కులను అందుకున్న తర్వాత తమ సంతోషాన్ని వ్యక్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని,జి. జితేందర్‌రెడ్డి, డి.ఆర్.ఓ. నారాయణ, ఎల్.ఏ.ఓ. ఎస్.హెచ్-01 అపర్ణ,కార్యాలయ సిబ్బంది,భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

- రాంగ్‌రూట్, ప్రమాదకర డ్రైవింగ్‌పై కఠిన చర్యలు
- రద్దీ ప్రాంతాలను పరిశీలించిన ట్రాఫిక్ జాయింట్ సీపీ






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్‌లో ట్రాఫిక్‌ను మరింత సాఫీగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని ట్రాఫిక్ అధికారులకు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ట్రాఫిక్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.వర్షాకాలంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో పెండింగ్ పనులను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రాంగ్‌రూట్‌లో ప్రయాణించే వాహనాలు, ప్రమాదకర డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రీ లెఫ్ట్‌ల వద్ద వాహనాల నిలుపుదలను నివారించి ట్రాఫిక్ నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని, యూ-టర్న్‌ల వద్ద వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచిం చారు.సమావేశం అనంతరం గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, బాటిల్‌నెక్ పాయింట్లను జాయింట్ సీపీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గచ్చిబౌలి విలేజ్, రాడిసన్ జంక్షన్, ఏఎంబీ మాల్ జంక్షన్, కొత్తగూడ జంక్షన్, అంజయ్యనగర్, లేబర్ అడ్డా ప్రాంతాలను సందర్శించి ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు.ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీకి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా బాటిల్‌నెక్ ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారాల కోసం కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కేబుల్ బ్రిడ్జి నుంచి ఐకియా ఫ్లైఓవర్ వరకు ఉన్న వీఐపీ మార్గాన్ని కూడా పరిశీలించి ట్రాఫిక్ ప్రవాహం, సిగ్నల్ నిర్వహణపై పలు సూచనలు చేశారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించేలా అధికారులు,







సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జాయింట్ సీపీ సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ట్రాఫిక్-1 డీసీపీ ఎస్. రవికుమార్, అదనపు డీసీపీ జి. హనుమంతరావుతో పాటు ఏడీసీపీలు, ఏసీపీలు, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ సేవలు వెలకట్టలేనివి

**ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ రవిశేఖర్ రెడ్డి**



వెంగళరావునగర్, మేజర్ న్యూస్: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తి ప్రధాత అని ఆయన జీవితం ఎందరికో ఆదర్శ ప్రాయం అని ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి ని పురస్కరించుకుని న్యూ ఢిల్లీ లోని సమతాస్థల్ రాజ్ ఘాట్ లోని ఆయన సమాధి వద్ద జగ్జీవన్ రామ్ కుమార్తె , మాజీ లోక్ సభ స్పీకర్ మీరా కుమార్ తో కలిసి బాబూ జగ్జీవన్ రామ్ సమాధి పై పుష్ప గుచ్ఛాలు వుంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు అని, స్వాతంత్ర సమరయోధునిగా, సంఘ సంస్కర్తగా, తన పరిపాలనా దక్షతతో బాబూ జగ్జీవన్ రామ్ భారతావనికి విశేష సేవలందించారని కొనియాడారు. చిన్ననాటి నుండి సాధారణ జీవితం గడిపి అత్యున్నత స్థానానికి ఎదిగిన జగ్జీవన్ రామ్ ఎందరికో ఆదర్శ ప్రాయుడని, ఆయనను మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాలని డాక్టర్ రవిశేఖర్ రెడ్డి అన్నారు.

# అనాధ విధ్యార్థులకు కృష్ణ గోపాల్ సేవా సమితి అల్పాహారం వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃకుమారి జశ్వితజన్మదినోత్సం సందర్భంగా య కృష్ణ గోపాల్ సేవా సమితి వారు అనాధ పిల్లల పాఠశాలలో అల్పాహార వితరన కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో సుమారు 250 మంది అనాధ, పేద పిల్లలు పాల్గొని అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు డా. కపిల్ కుమార్ అగర్వాల్ తో పాటు సమితి సభ్యులందరూ కలిసి కుమారి జశ్వితతో కేక్ కట చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కుమారి జశ్విత ఆయురారోగ్యాలు, అష్టైశ్యర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు, ఇతర కార్యాల సందర్భంగా ప్రతి ఒక్కరు తమ వంతుగా పేదలు, అనాధలకు సేవలందించాలని తద్వారా మానసిక సంతృప్తి పొందవచ్చని ఈ సందర్బంగా కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. దాతలు 8106876999 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# నూతన వధూవరులకు కౌలె జగన్నాదం శుభాకాంక్షలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసోజు లక్ష్మణాచారి కుమారుడు మహేష్‌చారి – వైష్ణవి ల రిసెప్సన్ వేడుక కార్యక్రమం కర్మన్‌ఘాట్‌లో జరిగింది. వేడుక కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేడుకలో పాల్గొన్న వారిలో మహాసభ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచ మురళీధర్‌చారి, అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి, ఎల్బీనగర్ అధ్యక్షులు కంపోజు జంగాచారి, అంబర్‌పేట అధ్యక్షులు కొండోజు సురేష్‌చారి, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కస్తోజు శ్రావణి, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, రాష్ట్ర మహిళా కార్యదర్శిశ బోనాల ఇందిర, కొడంగల్ అధ్యక్షులు బ్రహ్మంచారి, 33 జిల్లాల కన్వీనర్ పోకూరి లక్ష్మణచారి, రాష్ట్ర కార్యదర్శి వీరేష్‌చారి, సలహాదారులు వెంకటాచారి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# బాబూ జగ్జీవన్‌రామ్‌కు ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఅణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన సామాజిక వేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్‌కు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ ఘన నివాళ్లు అర్పించారు. బిజెఆర్ వర్ధంతిని పురస్కరించుకొని సాహెబ్‌నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని బాబూ జగ్జీవన్‌రామ్‌కు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. దేశ అభ్యున్నతి కోసం, బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం బిజెఆర్ చేసిన సేవలను ఈ సందర్బంగా ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో సాహెబ్‌నగర్ యస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పొరంద జగ్‌మోహన్, ఉపాధ్యక్షులు యంజాల బిక్షపతి, పారంద లక్ష్మయ్య, నర్సింమ్మ, కొంగరి రమేష్, పారంద కిరణ్, కొంగరి నరేష్, హరీష్, శివ తదితరులు పాల్గొన్నారు,

# బి.జె.ఆర్ కు జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం ఘన నివాళులు

## జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడిన బి. అనంతయ్య, ముద్దంగుల బాలరాజు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి ఉప ప్రధాని, సమ సమాజ స్థాపనకై కృషి చేసిన కృషీవలుడు డా. బాబ్జీ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం నాయకులు ఘన నివాళ్లు అర్పించారు. దేశ అభ్యున్నతి కోసం, అణ గారిన వర్గాల సంక్షేమం కోసం బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను ఈ సందర్బంగా సంఘం ప్రధాన కార్యదర్శి బి. అనంతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దంగుల బాలరాజు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బొజ్జ స్వామి, మలక్‌పేట నియోజకవర్గం అధ్యక్షులు లు కొనియాడారు.




# నాంపల్లి క్రిమినల్ కోర్టులో ఆదివారం అర్ధరాత్రి అగ్ని మంటలు

## సకాలంలో అగ్నిమాపక దళాలు రంగంలోకి దిగడంతో తప్పిన ముప్పు....



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్‌,మేజర్‌న్యూస్‌ః. నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాంగణంలోని మూడవ అంతస్తులోగల ఆరవ కోర్టు భవనంలో హై ఓల్టేజీ,వర్షంతోపాటు చెట్ల కొమ్మలు భవనం కిటికీల్లోకి అనుకోవడంతో ఆదివారం అర్ధరాత్రి 12.30 గంటలకు ఆకస్మాత్తుగా పొగ మంటలు రావడంతో, అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసు భద్రతా,కోర్టు సిబ్బంది అప్రమత్తం అయి, అగ్నిమాపక దళాలకు తగిన సమాచారం ఇవ్వడంతో,హుటాహుటీన ఫైరింజన్ వాహనాలు నాంపల్లి క్రిమినల్ కోర్టుకు చేరుకుని,మూడవ అంతస్తులో పైప్‌లతో నీళ్ళను పిచికారి చేయడంతో, పెద్ద ముప్పు తప్పింది. ఈ అగ్ని ప్రమాదంలో కేవలం తలుపువద్దగల పేపర్లుతప్పా,ఇతర విలువైన డాక్యుమెంట్లకు ఏలాంటి నష్టం వాటిల్లలేదని కోర్టువద్ద భద్రత చర్యలు చేపడుతున్న వారు తెలిపారు. ఇటీవలే,కోర్టు ప్రాంగణంలో పేరుకుపోయిన చెట్ల కొమ్మలను కత్తిరించగా, మరికొన్ని చెట్ల కొమ్మలను వదిలివేయడంవల్లనే, అగ్నిప్రమాదం జరిగేందుకు తగిన ఆస్కారం ఏర్పడినట్లు తెలిసింది. మొత్తానికి అగ్నిప్రమాదం అర్ధరాత్రి సమయంలో చోటుచేసుకోవడంతో పెద్ద ముప్పు తప్పిందని స్థానిక ప్రజలు,న్యాయవాదులు తదితరులు పేర్కొన్నారు

# గానసభలో బాలల సందడి!




శ్రీ జ్ఞాన సరస్వతి డ్యాన్స్ అకాడమీ , తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 'తెలంగాణ వైభవం' సాంస్కృతిక సందడి నిర్వహించారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. సృజన స్పందన వ్యవస్థాపకులు అంజన చౌదరి, అకాడమీ కార్యదర్శి వాణి రమణ ఈ కార్యక్రమంలో పాల్గొని బాలలను అభినందించారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాలే బలమైన వేదిక

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కీలక పాత్ర పోషించాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకా నంద్ అన్నారు. సోమవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో 130వ డివిజన్ సుభాష్‌నగర్ పరిధిలోని జై శ్రీరామ్ నగర్ నూతన సంక్షేమ సంఘం ప్రతినిధులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వారాల వినోద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, సంక్షేమ సంఘాలు ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకె ళ్లడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. జై శ్రీరామ్ నగర్‌లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్ ముదిరాజ్, మైసగౌడ్, కిశోర్ ముదిరాజ్, జై శ్రీరామ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఖజానాదారు సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సుధీర్, రాసయ్య, బస్వరాజ్, శివాజీ, కృష్ణ ముదిరాజ్, యాదుల్, మనోజ్, పాస్టర్ నాని, ప్రసాద్, హరి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

### 20 లక్షల గంజాయి పట్టివేత - సికింద్రాబాద్‌లో అంతరాష్ట్ర రాకెట్ బట్టబయలు

సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : గంజాయి అక్రమ రవాణా చేస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టును రైల్వే పోలీసులతో కలసి ఈగల్ టీం పోలీసులు రట్టు చేశారు. బాలిడితో పాటు మహారాష్ట్రకు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుండి ? 20.56శ్రీ లక్షల విలువైన 41కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రైల్వే డీ ఎస్పీ ఎస్ ఎన్ జావేద్ మాట్లాడుతూ ఈగల్ టీం పోలీసులు, జీ ఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులతో కలసి సంయుక్తంగా చేసిన తనిఖీల్లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో మహారాష్ట్ర కు చెందిన మహేష్ దిలీప్ వాందేరే(25), కార్తీక్ చంద్రకాంత్ అంబే(30) మరో బాలుడు గంజాయితో పట్టు బడ్డారని తెలిపారు. ఒడిషాకు చెందిన ప్రధాన నిందితుడు సంజు సాహు సూచనలతో ఒడిశా నుండి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. అందులో భాగంగా వారు సికింద్రాబాద్ కు చేరుకొని దక్షిన్ ఎక్స్ ప్రెస్ రైల్లో మహారాష్ట్ర నాగపూర్ కు వెళ్లడం కోసం వేచి ఉండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వారి నుండి 20.56లక్షల విలువైన 41కిలోల గంజాయి స్వాదీనం చేసుకొని ఇద్దరు నిందితులను రిమాండ్ కు, బాలుడ్ని జువైనల్ హోమ్ కు తరలించి ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు..

## ఎస్ఐఆర్‌ను నిర్లక్ష్యం చేయవద్దు




సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : ఎస్ఐఆర్ ను నిర్లక్ష్యం చేయవద్దని ప్రతి ఒక్కరు పాల్గొని ఓటు హక్కును కాపాడుకోవాలని పద్మారావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ ఇన్చార్జి పవన్ కుమార్ గౌడ్ ప్రజలకు సూచించారు. చిలకలగూడ మార్కండేయ నగర్‌లోని బూత్ నంబర్ 79లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో గుర్రం పవన్ కుమార్ గౌడ్ సోమవారం పాల్గొని ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేశారు. ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ కనకయ్య, పాషా సుధాకర్‌రెడ్డి ముక్కా శ్రీనివాస్, యాదగిరి యాదవ్, మహేంద్రగౌడ్, హరి చారి, నాగలక్ష్మితోపాటు ఏ ఈ ఆర్ ఓ కుమార్, నరేందర్, నాయక్ పాల్గొన్నారు.

# మౌలాలిలో రూ 78 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతోనే మౌలాలి అభివృద్ధి : కాంగ్రెస్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో మంజూరైన నిధులతో సోమ వారం మౌలాలిలో రూ 78 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వివిధ అభివృద్ధి పనులు ప్రారంభమైనాయి. ఈ పనులను కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తాము పలు కాలనీలలో పాదయాత్ర చేసిన సమయంలో ఆయా కాలనీ వాసులు పలు సమస్యలపై తమకు వినతిపత్రం సమర్పిం చారని తెలిపారు. ఆయా సమస్యలను తాము, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు దృష్టికి తీసుకుని వెళ్లి, ఆయన
సహకారంతో నిధులు మంజూరైనాయని తెలిపారు. దీంతో నేడు 78 లక్షల రూపా యలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభిం చినట్లు చెప్పారు. ఇందులో భాగంగా మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతీనగర్ హిమాలయ టవర్స్ వద్ద రూ.36 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం, అదే విధంగా మరో రూ.32 లక్షలతో మహాత్మా గాంధీ నగర్‌లో స్మశానవాటిక అభివృద్ధి పనులు మంజూరైనాయని చెప్పారు. ఇదే స్మశాన వాటికకు గతంలో రూ.34 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని తెలిపారు. ఎస్పీ నగర్‌లో రూ.10 లక్షల వ్యయంతో రోడ్డు అభివృద్ధి పనులు కూడా ప్రారంభం కావటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ, అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ అభివృద్ధి పనులన్నీ మైనంపల్లి హన్మంత రావు కృషి, చొరవతో ప్రారంభమైనాయని, అయితే ఇతర పార్టీల నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం ఈ పనులు తమ వల్ల జరిగాయని ప్రచారం చేయడం గర్హనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ జనరల్ సెక్రెటరీ సలీం, ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీనివాస్, సీనియర్ నాయ కులు హమీద్ భాయ్, మంద భాస్కర్, ఎల్లం, షకీల్, నర్సింగ్ రావు, ప్రేమ్, మల్లేష్, నాగార్జున, నాయుడు, భీమ్రాజ్, కుమార్, మహిళా నాయకురాలు జాన్ బీ, యూత్ కాంగ్రెస్ అజయ్, సాయి, లక్ష్మణ్, కాలనీ ప్రెసిడెంట్ రమణ,సునీత,లక్ష్మి, రాధిక, సుధాకర్, లక్ష్మణ్, పృధ్వి, శ్రీకాంత్, సునీల్, భాస్కర్, వంశీ, విటల్ తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాన న్యాయమూర్తికి తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : హైదరాబాద్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కే . సాయి రమ దేవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం బార్ అసోసియేషన్ ఏసీ హాల్ లో మొదటి సారిగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమే ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు తమ సమస్యలను ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ సభ్యులు కిరణ్ కుమార్ తో పాటు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రేట్ల బాల్ రాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ , సీనియర్ న్యాయవాది రాజి రెడ్డి తదితరులు న్యాయవాదులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు.బార్, బెంచ్ మధ్య సమన్వయం బలోపేతం కావాలని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కి విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల లో కోర్టుల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది జోక్యం కొన్ని సందర్భాల్లో మితిమీరుతోందని, వారి వ్యవహార శైలిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. లోక్ అదాలత్ విధానం లో కేసులను తగ్గించే పేరుతో బాధితులకు కొన్ని రకాల కేసులను రాజి కుదిర్చేందుకు సెక్షన్ ఆర్బిట్రేషన్ చేసి రాజి చేయడం సరికాదన్నారు.
న్యాయవ్యవస్థలో పరస్పర గౌరవం అత్యంత ముఖ్యమని, న్యాయవాదులు, న్యాయాధికారుల మధ్య సమన్వయం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. అనంతరం సమావేశంలో ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, బార్ అసోసియేషన్ సభ్యులు ప్రస్తావించిన సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. న్యాయాధికారుల కొరతను భర్తీ చేసేందుకు నియామక ప్రక్రియ కొనసాగుతోందని, నవంబరు నాటికి కొత్త న్యాయాధికారులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.
కొత్తగా వృత్తిలోకి వస్తున్న న్యాయవాదులు , సీనియర్ న్యాయవాదుల వద్ద శిక్షణ పొంది అనుభవం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విభాగంలో అనుభవజ్ఞులైన న్యాయవాదుల మార్గదర్శకత్వాన్ని వినియోగించుకోవడం ద్వారా వృత్తి నైపుణ్యం పెరుగుతుందని అన్నారు.
కోర్టు రికార్డు గదుల నిర్వహణ, పాత రికార్డుల తొలగింపు వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాద ఘటన నేపథ్యంలో అన్ని కోర్టు భవనాల్లో భద్రతా ప్రమాణాలను సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.
బార్ అసోసియేషన్, న్యాయాధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి రెండు నుంచి మూడు నెలల సమయం ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తి కోరారు. అందరి సహకారంతో న్యాయవ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం 12 వ అదనపు సెషన్స్ జడ్జి అర్చన కుమారి తో పాటు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పలువురు న్యాయ మూర్తులను బార్ అసియేషన్ సభ్యులు శాలువాలతో సత్కరించి పూల మొక్కలను అందేశారు. కార్యక్రమం లో నాంపల్లి క్రిమినల్ కోర్టు నుంచి.బార్ కౌన్సిల్ నుంచి ఎన్నికైన మహిళా సభ్యురాలు సి.హెచ్. భాను చంద్రికా . జె .ఏం . పి.అరుణ కుమారి, మూడవ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వి.రజినీ ,మొదటి జె.ఏం కుష్బూ ఉపాధ్యాయ, ఐదవ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ సుష్మా , పదవ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ జి. ప్రసీద , తొమ్మిదవ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ బి. జయశ్రీ బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి టి.చంద్ర శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యాకులు పి. ఎల్. నరేష్, బాబీతా పవార్,న్యాయవాదులు షావుకారు శ్రీనివాస్, రాజ్ కుమార్, అమర్ గుప్తా,తిరుపతి వర్మ , తదితరులు పాల్గొన్నారు.




## భీమ జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి జాన్వీ కపూర్!



హైదరాబాద్, మేజర్ న్యూస్: శతాబ్ద కాలపు సుదీర్ఘ చరిత్ర, నమ్మకానికి మారుపేరుగా నిలిచిన ప్రముఖ ఆభరణాల సంస్థ 'భీమ జ్యువెలర్స్' తమ సరికొత్త జాతీయ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి జాన్వీ కపూర్‌ను ప్రకటించింది. సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవిస్తూనే, దేశవ్యాప్తంగా ఉన్న నవతరం వినియోగదారులతో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడంలో భాగంగా ఈ భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. జాన్వీ కపూర్‌లో ఉన్న దక్షిణ భారతీయ మూలాలు, దేశవ్యాప్తంగా ఆమెకున్న విశేష ప్రజాదరణ.. భీమ జ్యువెలర్స్ యొక్క సుసంపన్నమైన దక్షిణ భారతీయ వారసత్వాన్ని దేశవ్యాప్తంగా మరింత మంది ప్రేక్షకులకు చేరువ చేసేందుకు ఎంతగానో దోహదపడతాయని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నటి జాన్వీ కపూర్ మాట్లాడుతూ మా కుటుంబ వేడుకలు, ముఖ్య ఘట్టాలలో ఆభరణాలు ఒక భాగం కావడం నేను చూసిన అత్యంత మధురమైన జ్ఞాపకాలలో ఒకటి. 100 సంవత్సరాల సుదీర్ఘ వారసత్వం ఉన్న భీమ జ్యువెలర్స్.. నమ్మకం, సంప్రదాయం, అద్భుతమైన పనితనాన్ని ప్రతిబింబిస్తోంది, అటువంటి గొప్ప సంస్థ ప్రయాణంలో నేను కూడా భాగం కావడం ఎంతో ఆనందంగా ఉంది" అని తన సంతోషాన్ని పంచుకున్నారు. భీమా అధికార ప్రతినిధి మాట్లాడుతూ భీమ జ్యువెలర్స్‌లో ఆభరణం అంటే కేవలం ఒక అలంకారం మాత్రమే కాదు, అది జీవితంలోని అత్యంత విలువైన క్షణాలలో ఒక భాగం. జాన్వీ కపూర్‌లోని ఆప్యాయత, అందం మరియు ఆమె మూలాల పట్ల ఆమెకున్న అపారమైన గౌరవం.. ఆమెను మా బ్రాండ్‌కు సరిగ్గా సరిపోయేలా చేశాయి. ఆమెను భీమ జ్యువెలర్స్ కుటుంబంలోకి స్వాగతించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పరామర్శించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : వరంగల్ జిల్లా కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తు న్న సమయంలో మార్గ మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును సోమవారం పటాన్ చెరువు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంభీపూర్‌లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడటం సంతోషకరమని పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు పూర్తిగా విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇద్దరు నాయకులు నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన పలు అంశాలపై కూడా స్వల్పంగా చర్చించినట్లు తెలిసింది. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు త్వరలోనే తిరిగి ప్రజా సేవలో పాల్గొంటారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..



నిజాంపేట్ మేజర్ న్యూస్ :బాచుపల్లి సాయి నగర్‌లో డా. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ ఎంఆర్‌పీఎస్ నాయకుడు మేడ సంజీవ మాదిగ పాల్గొని, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి భావితరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన జీహెచ్‌ఎంసీ ఎంఐసీపీఐ అధ్యక్షుడు జనోళ్ల అనిల్ కుమార్ కూడా డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, సమాజానికి అందించిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని డా. బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

సూర్య
www.suryaa.com



# నూతనంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన ముగ్గురు డి.ఐ.జీ.లు-ఐదుగురు జిల్లా రిజిస్ట్రార్లు

● డి.ఆర్.గా పదోన్నతి పొందిన నలుగురు అధికారులు పదవీ బాధ్యతల స్వీకరణ ● అయ్యో!..... ప్రణయ్‌కుమార్.... అదే రోజు పదోన్నతి-అదే రోజు రిటైర్‌మెంట్ ● సీనియర్ అసిస్టెంట్లకు సబ్ రిజిస్ట్రార్‌గా పదోన్నతులు ఇంకెప్పుడు? ● సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇంకెంత కాలం ఇన్‌ఛార్జీల పాలన



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్‌గాంధీ హనుమంతు గత మంగళవారం ఈ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులను బదిలీ చేయడమేగాక, మరో నలుగురు డి.ఆర్.లకు పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు వారందరు తమకు కేటాయించిన ప్రాంతాల కార్యాలయాల్లో పదవీబాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఏస్ట్రీ ట్వింకిల్ జాన్‌ను నిజామాబాద్ డి.ఐ.జి.గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. మొత్తం ముగ్గురు డి.ఐ.జి.లు,ఐదుగురు జిల్లా రిజిస్ట్రార్లను బదిలీ చేస్తూ స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్‌గాంధీ హనుమంతు గత మంగళవారం తగిన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. వరంగల్ డి.ఐ.జి.గా విధులు నిర్వహిస్తున్న ఎం.సుభాషిణీని రంగారెడ్డికి,కరీంనగర్ డి.ఐ.జి.గా విధులు నిర్వహిస్తున్న బి. ప్రవీణ్‌కుమార్‌ను మేడ్చల్-మల్కాజిగిరి,వరంగల్ డి.ఐ.జి.గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్)ఎం. రవీందర్‌రావును రంగారెడ్డి,నల్గొండ జిల్లాల డి.ఆర్.గా,కరీంనగర్ (ఎం.వి.అండ్ ఏ)లో ఉన్న స్థితప్రజ్ఞను అక్కడే డి.ఆర్.గా,హైదరాబాద్ (ఎంవీ అండ్ ఏ)లో ఉన్నహెచ్. రవిని అక్కడే డి.ఆర్.గా,వరంగల్‌లో ఉన్న డి. ఫణీందర్‌ను మహబూబ్‌నగర్ డి.ఆర్.గా నియమించగా ,వారుకూడ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

**నలుగురు సీనియర్ సబ్ రిజిస్ట్రార్లకు డి.ఆర్.గా పదోన్నతులు.....**పలువురు సీనియర్ సబ్ రిజిస్ట్రార్లకు పదోన్నతులు కల్పించే శాఖ అంతర్గత పదోన్నతుల కమిటీ (డి.పి.సి.) ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, నలుగురు సబ్ రిజిస్ట్రార్లకు జిల్లా రిజిస్ట్రార్లుగా పదోన్నతులు కల్పించడంతో , సీనియర్ సబ్ రిజిస్ట్రార్ అయిన ప్రణయ్‌కుమార్‌కు డి.ఆర్.గా పదోన్నతి కల్పించగా, ఆయన గత మంగళవారం రోజే పదవీ విరమణ పొందిన విషయం అందరికి తెలిసిందే. కాప్రా సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న వై. వనజాకుమారికి మెదక్ డి.ఆర్.గా, ఏ.శ్రీనివాస్‌ను ఖమ్మం,బి. రాంజీకి రంగారెడ్డి డి.ఆర్.(ఎం.వి-ఎ)గా పోస్టింగ్‌లు ఇవ్వడంతో, వారుకూడా తమకు కేటాయించిన కార్యాలయాల్లో పదవీ బాధ్యతలు చేపట్టారు.

**అయ్యో!...పాపం డి.ఆర్. ప్రణయ్‌కుమార్.....అదే రోజు పదోన్నతి-అదే రోజు రిటైర్‌మెంట్.....**

స్టాంపులు,రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతులు చాలా చిత్రవిచిత్రంగా ఉంటాయిఇ. ఏందుకంటారా....గత మంగళవారం సీనియర్ సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రణయ్‌కుమార్‌కు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి వచ్చినట్లే వచ్చి,ఒక్కసారిగా కార్యాలయంనుంచి పూర్తిగా బయటికి పంపించారు. ఈ శాఖలో పదోన్నతులు అనేది ఎంత చిత్ర విచిత్రంగా ఉంటాయో అనడానికి ప్రణయ్‌కుమార్‌కు పదోన్నతి వచ్చినట్లే వచ్చి,అదే రోజు కార్యాలయానికే గుడ్‌బై చెప్పేవిధంగా పదోన్నతి లభించడంతో ఈ శాఖ ఉద్యోగ,అధికారుల్లో తీవ్ర చర్చానీయాంశంగా మారింది. ప్రణయ్‌కుమార్‌కు లభించిన పదోన్నతి విషయంలో జరిగిన ఘోర అవమానంపట్ల ఉద్యోగుల్లో,ప్రజల్లోకూడా తీవ్ర చర్చానీయాంశంగా మారింది. వాస్తవానికి ప్రణయ్‌కుమార్‌కు పదోన్నతి కల్పించే విషయంపై డి.పి.సి. సమావేశంలో ఓ నెల రోజుల క్రితమేం తగిన నిర్ణయం తీసుకున్నప్పటికి, ఆ నిర్ణయం అమలు అయ్యేవరకు ఏకంగా నెల రోజుల సమయం పట్టడంతో, ఇంకేముంది.... ప్రణయ్‌కుమార్‌కు మంగళవారం రోజే డి.ఆర్.గా పదోన్నతి కల్పించారు. అదే రోజు ఆయన పదవీ విరమణ పొందడంతో ఒక్కసారిగా ప్రణయ్‌కుమార్ శ్రేయోభిలాషుల్లో,తోటి అధికార,ఉద్యోగ సిబ్బందిలోకూడా తీవ్ర నిరాశ ఏర్పడింది. అంతేగాక, ప్రణయ్‌కుమార్‌కు డి.ఆర్.గా పదోన్నతి పొందిన ఆనందంకూడా ఇసుమంతకూడా లేకుండా పోయిందనే ఆరోపణలు శాఖలో సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. ఏది ఏమైన ఆదే రోజు పదోన్నతి- అదో రోజు పదవీ విరమణ విషయం అందరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

**సీనియర్ అసిస్టెంట్లకు సబ్ రిజిస్ట్రార్‌గా పదోన్నతులు ఇంకెప్పుడు.....**
**ఏంతకాలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇన్‌ఛార్జీల పాలన....**

స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖలో చాలమేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పూర్తి స్థాయిలో సబ్ రిజిస్ట్రార్లు లేకపోవడంతో, సంబంధిత ఉన్నతాధికారులు, తాత్కలికంగా సీనియర్ అసిస్టెంట్లకే ఇన్‌ఛార్జీ సబ్ రిజిస్ట్రార్‌గా నియమించి, పరిపాలనను కొనసాగించే దుస్థితి నెలకుంది. వాస్తవానికి సంబంధింత శాఖలో అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో సబ్ రిజిస్ట్రార్‌గా కొనసాగే అర్హతలు ఉన్నప్పటికి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులుమాత్రం,వీరికి పదోన్నతులు కల్పించకుండా కాలయాపన చేయడంతో వారు నిరాశతోనే తమకు అప్పగించిన విధులను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని చాలా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సీనియర్ అసిస్టెంట్లనే ఇన్‌ఛార్జీ సబ్ రిజిస్ట్రార్‌గా నియమించి, రోజువారి కార్యకలాపాలను కొనసాగించే దుస్థితి నెలకుందనే విమర్శలు సర్వత్రా ప్రజల్లో వినవస్తున్నాయి. ఆస్తులకు సంబంధించిన అతి ముఖ్య శాఖలో సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సబ్ రిజిస్ట్రార్‌లతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను చేపట్టవల్సి ఉండగా, అందుకు భిన్నంగా సీనియర్ అసిస్టెంట్లకే తాత్కలిక ఇన్‌ఛార్జీలు నియమించి, వారిచేత రోజు వారి కార్యకలాపాలను నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రజలే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ఆదాయాన్ని సమకూర్చిపెట్టడమేగాక, ప్రజల ఆస్తులకు సంబంధించిన కార్యకాలాపాలకు సంబంధించిన విషయం కావడంవల్ల,ఈ శాఖపట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, శాఖ ఉన్నతాధికారులు తక్షణమే సబ్ రిజిస్ట్రార్లుగా అన్ని అర్హతలు కలిగిన సీనియర్ అసిస్టెంట్లకు సబ్ రిజిస్ట్రార్‌గా పదోన్నతులు కల్పించి, తాత్కలిక ఇన్‌ఛార్జీ పాలనకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ విషయంలో రాష్ట్ర స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు, ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్‌లు ఏలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి....!

## ఆషాఢ బోనాల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి-రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావు

### ఈనెల 16న గోల్కొండలోని శ్రీజగదాంబ మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: ఆషాడ బోనాల ఉత్సవాల్లో ఏక్కడ కూడా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖలు సమన్వయంతో కల్సి ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం గోల్కొండ కోట ఆవరణలో పోలీస్,రెవెన్యూ,ఆర్.అండ్ బి.,విద్యుత్,దేవాదాయ,వైద్య ఆరోగ్య,జిహెచ్ఎంసి,అగ్నిమాపక,టూరిజం,సమాచార శాఖ ఇతర శాఖల అధికారులతో శ్రీజగదాంబ మహంకాళి దేవస్థానంలో బోనాల కార్యక్రమం ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో నగర అదనపు సి.పి. తఫ్సీర్ ఇక్బాల్,సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఇతర శాఖల ఉన్నతాధికారులతోకల్సి పాల్గొని ఉత్సవ వేడుకల్లో శాకల వారిగా చేపట్టే పలు కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బోనాల ఉత్సవ వేడుకలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, బోనాల ఉత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు,ప్రజలకు,వి.ఐ.పి.లకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా పోలీసులు నిరంతర పర్యవేక్షణ చేయాలని,ఆర్.అండ్ బి. శాఖ భక్తులకు ఇబ్బంది కలుగకుండా స్టేజీలు,బారికేట్లను ఏర్పాటు చేయాలని,రెప్పపాటుకూడా విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేయాలని,సౌండ్ ప్రూఫ్ జనరేటర్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. గోల్కొండ నుంచి తొలి బోనం జూలై,16వ తేదిన ప్రారంభం అవుతుందని, ఏలాంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు అసౌకర్యం కలుగకుండా ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆది వారాలు 19,23వ తేదిల్లో వస్తున్నందున, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని,నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ప్రసంగిస్తూ బోనాల నేపథ్యంలో అధికారులందరూ నిర్దేశించిన సమయానికి ఏర్పాట్లు పూర్తిచేసి అందించాలని, వేడుకల్లో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని,ఏక్కడకూడా ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిహెచ్ఎంసి అధికారులు స్ట్రీట్ లైటింగ్,రోడ్ల మరమ్మతు,మొబైల్ టాయిలెట్లు తదితర ఏర్పాట్లపై వివరించారు. అడిషనల్ సి.పి. మాట్లాడుతూ పోలీస్ బందోబస్తు,రూట్ ఇన్‌స్పెక్షన్,రోప్ వే,ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ ప్రాంతాలతోపాటు ఏక్కడ ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటామన్నారు. డి.ఎం.హెచ్.ఓ.డా. ప్రసంగిస్తూ తమ శాఖద్వారా హెల్త్ క్యాంపులు,అంబులెన్స్‌లు ఏర్పాటు చేయటంతోపాటుమెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. విద్యుత్ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని, సౌండ్ ప్రూఫ్ జనరేటర్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ఇక్కడకూడా లూజ్ వైరింగ్ లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు విద్యుత్ అధికారులు,నిరంతరం పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాల్లో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా అగ్నిమాపక వాహనాలు,సిబ్బందితో సిద్ధంగా ఉంచుతామని, కంట్రోల్ రూమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా అధికారులు భక్తులకు ఏప్పటికప్పుడు సమాచారం అందించడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. నగరంలోని పలు బస్టాప్‌లనుంచి ప్రత్యేకంగా ఆర్టీసి తరపున గోల్కొండ కోటకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. సమాచార శాఖద్వారా లైవ్ టెలికాస్ట్ చేపట్టడం,ఉత్సవాల నిర్వహణపై ముందుస్తుగా విస్తృత ప్రచారం చేపట్టడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఆకుల చంద్రశేఖర్,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వెంకన్న,డి.ఎం.హెచ్.ఓ. డా. పుట్ల శ్రీనివాస్,ఆర్టీసి ఈ.డి. శ్రీధర్,ఆర్.అండ్ బి. ఈ.ఈ. మనోహర్, ట్రాఫిక్ ఏ.సి.పి. కాజల్‌సింగ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ జగన్, ఈ.ఈ. లాల్‌సింగ్,పర్యాటక,విద్యుత్,పోలీస్,రెవెన్యూ,దేవాదాయ శాఖ అధికారులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఫించన్‌దారుల ముఖ గుర్తింపు ప్రక్రియ నమోదుకు సత్వరమే తరలిరావాలి-తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్: ఆసిఫ్‌నగర్ మండల పరిధిలో ఆసరా ఫించన్లను పొందుతున్న ఫించన్‌దారుల ముఖ గుర్తింపు సర్వేకు చివరి గడువు ముగిసిన ందుకు,ఏవరైతే ఇప్పటికి ముఖ గుర్తింపు సర్వేకు రాలేనివారందరు సత్వరమే విజయనగర్‌కాలనీలోగల తమ మండల కార్యాలయానికి రావాలని,లేనిచో,వారి పింఛన్లు పూర్తిగా నిలిపివేయడం జరుగు తుందని,దీనివల్ల ఫించన్ డబ్బులను తీసుకోలేని పరిస్థితి నెలకుంటుందని ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ గుర్తింపు ప్రక్రియ సర్వే మే నెలనుంచియే ప్రారంభం అయ్యిందని,ఇంకా చాలా మంది ఫించన్‌దారులు ముఖ గుర్తింపు నమోదుకు ముందుకువచ్చినారని, మరికొంత మంది నేటికి ముందుకు రావడానికి వెనుకడుగు వేయడం సరికాదని, కొందరు ఆధార్ డేటా బేస్‌లోని వివరాలు సరిపోవడంలేదని,కొందరు ఇప్పటికే చనిపోగా ,మరికొందరు ముఖ గుర్తింపు,వేలి ముద్రలు నమోదు కావడంలేదని,ఇంకొందరు తప్పుడు ఆధార్ నెంబర్లు ఉండడం,ఇంకొందరు బ్రతుకు జీవనోపాధికోసం ఇతర ప్రాంతాలకు వలసగా వెళ్ళినవారు,చనిపోయిన వారు ఉన్నట్లు,వారిని అనర్హులుగా గుర్తించి,చివరి దశలో ఫించన్ జాబితానుంచి వారి పేర్లను తొలగించడం జరుగుతుందన్నారు. తమ మండల కార్యాలయ సిబ్బందిసైతం గత మే నెలనుంచే బస్తీల్లో క్యాంపులు నిర్వహించి,అక్కడిక్కడే ముఖ గుర్తింపును నమోదు చేయడం జరిగిందని,మరికొందరు ఫించన్‌దారులు తమ మండల కార్యాలయానికివస్తే, వారికి కేవలం ఐదు నిమిషాల్లోనే, ముఖ గుర్తింపు నమోదు చేయించుకుని వారిని పంపించడం జరిగిందన్నారు. తమ మండల కార్యాలయంనుంచి 32,986 మంది ఫించన్‌దారులు ఉన్నారని, ఫించన్ లబ్దిదారులందరు తప్పని సరిగ్గా మండల కార్యాలయానికి విచ్చేసి,ముఖ గుర్తింపు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ఓ ప్రకటనలో కోరారు. ఫించన్‌దారుల కుటుంబీకులుకూడా వాస్తవాలను తమకు తెలియజేయాలని, ఫించన్‌నుపొందుతూ చనిపోతే,వాటి వివరాలను తమ మండల కార్యాలయాల్లో తెలియజేయవల్సిన బాధ్యత కుటుంబీకులదేనని,ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని ఆమె తెలిపారు.